
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక



వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో
నూతనంగా ఏర్పాటు చేయనున్న టిఫిన్ మరియు మినీమీల్స్
హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కలిగిన వంట వారు కావలెను.
కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.

Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 277 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 22 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 276 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 21 August 2024 PAGES : 8 PRICE : 5/-

## వారంలో రోజుల్లో కొత్త పార్టీ..

- కలిసి వచ్చే వారితో పొత్తు: చంపై సోరెన్
- నేను పదవీ విరమణ చేయను
- కొత్త పార్టీని బలోపేతం చేస్తా
- మంచి స్నేహితుడిని కలిస్తే వారితో కలిసి ముందుకు సాగుతా'



## విదేశీ పర్యటనకు ప్రధాని మోదీ..

- పోలాండ్, ఉక్రెయిన్‌లో మూడు రోజుల పర్యటన!
- ఐరోపాలో భారత్ కు కీలక ఆర్థిక భాగస్వామిగా పోలాండ్
- ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పోలాండ్ అధ్యక్షుడు, ప్రధానులతో మోదీ సమావేశం
- ప్రవాస భారతీయులను ప్రధాని సమావేశం






## లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా ముందుకు అడుగులు

- పాశ్చాత్య ఆలోచన ధోరణికి స్వస్తి పలికేందుకు బీజేపీ ఆవిర్భావం అయ్యింది
- సభ్యత్వ నమోదు కార్యక్రమం అనేది మన బాధ్యత
- లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం
- భారతీయ సంస్కృతి విధి విధానాలతో బీజేపీ పని చేస్తుంది
- రాష్ట్రంలో 37 లక్షల వరకు సభ్యత్వం ఉన్నారు
- మోదీ ఆధ్వర్యంలో భారతదేశం అతి పెద్ద ఐదోవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని వెల్లడి

# భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ

- పోలీసు శాఖకు ప్రతిష్ట.. ప్రజల భద్రతకు భరోసా
- నేరం చేస్తే శిక్ష తప్పదనే భయం కల్పించేలా పోలీసులు పని చేయాలి
- ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే అదే వారికి చివరి రోజు కావాలి
- విచారణలో పోలీసులు ఆలస్యం చేస్తే నేనే ఘటనా స్థలానికి వెళతా
- హెూం శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు




**అమరావతి**

రాష్ట్రంలో పోలీసింగ్ లో స్పష్టమైన మార్పు కనిపించాలని, కలిసికట్టుగా పని చేసి పోలీసు శాఖ ప్రతిష్ట మళ్లీ నిలబెట్టడంతో పాటు ప్రజల భద్రతకు భరోసా ఇద్దాం అని సీఎం చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. సీఎం చంద్రబాబు బుధవారం హెూంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారాకా తిరుమల రావుతో పాటు పోలీసు శాఖలోని ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెూం శాఖపై సచివాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నేరం చేస్తే శిక్ష తప్పుదు అనే భయం కనిపించేలా పోలీసు శాఖ పనిచేయాలి. నేరం జరిగిన తరువాత నేరస్తులను పట్టుకోవడం, శిక్షించడం ఒక ఎత్తు అయితే...అసలు నేరం చేయాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాలని సిఎం అన్నారు. ప్రజల భద్రతకు ఒక భరోసా ఇచ్చేలా - మిగతా3లో

## జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దు

- సీబీఐ పిటిషన్
- బ్రిటన్‌లో చదువుతున్న కుమార్తె వద్దకు వెళ్లేందుకు అనుమతి కోరిన జగన్
- ఇవ్వొద్దంటూ నేడు సీబీఐ వాదనలు
- నిర్ణయాన్ని ఈ నెల 27కు వాయిదా వేసిన కోర్టు

బ్రిటన్ వెళ్లేందుకు అనుమతినివ్వాలంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీబీఐ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై నేడు వాదనలు జరిగాయి. సీబీఐ తన వాదనలు వినిపిస్తూ జగన్ విదేశీ పర్యటనకు అనుమతి నివ్వవద్దని కోర్టును కోరింది. జగన్ తరపు న్యాయవాదులు కూడా - మిగతా3లో



## ఉచిత బస్సు 260 కోట్లు భారం!

- ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..
- ప్రభుత్వంపై ప్రతినెలా రూ.260 కోట్ల వరకు అదనపు భారం!
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై సిద్ధమైన నివేదిక
- అదనంగా 2వేల బస్సులు, 3500 మంది డ్రైవర్లు అవసరమన్న అధికారులు



**విజయవాడ**

ఏపీలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కసరత్తు జరుగుతోంది. ఈ విషయమై అధికారుల కమిటీ తాజాగా నివేదికను సిద్ధం చేసింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే రద్దీ పెరుగుతుందని, అదనంగా బస్సులు కొనుగోలు చేయాల్సి ఉంటుందని అధికారులు నివేదికలో పేర్కొన్నారు. అదే సమయంలో ఖాళీగా ఉన్న డ్రైవర్ పోస్టులను కూడా భర్తీ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం అమలుచేస్తే అదనంగా 2వేల - మిగతా3లో



## మీకు చెబితే అర్థం కాదా

- ఆళ్లను మందలించిన సుప్రీం కోర్టు
- ఓటుకు నోటు కేసు... ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్లను కొట్టేసిన సుప్రీంకోర్టు
- ఓటుకు నోటు కేసులో రెండు పిటిషన్లు దాఖలు చేసిన ఆళ్ల
- రాజకీయ కక్షలకు కోర్టును వేదికగా చేసుకోవద్దని సుప్రీంకోర్టు సూచన
- విచారణ జరిపిన జస్టిస్ సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం

## గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానం

- ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్న ఆంధ్ర ప్రదేశ్
- ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ సెక్టార్‌లో 5 బిలియన్ల యూఎస్ డాలర్ల పెట్టుబడికి బ్రూక్‌ఫీల్డ్ సుముఖం
- 3500 ఎండబ్ల్యూ సోలార్ , 5500 ఎండబ్ల్యూ పవన ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తామని ఎవ్రెన్ సంస్థ వెల్లడి
- పెట్టుబడిదారులకు, ప్రజలకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు అనుకూల వాతావరణం కల్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- పుష్కలంగా సౌర, పవన వనరులతో పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ఆంధ్ర ప్రదేశ్ అనుకూలం
- ముఖ్యమంత్రి, ఇంధనశాఖామంత్రులతో సమావేశమైన బ్రూక్ ఫీల్డ్, యాక్సిన్ సంస్థల ప్రతినిధులు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 21)**

పునరుత్పాదక ఇంధన పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానాలలో ఒకటిగా పరిగణించబడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5 బిలియన్ల యూఎస్ డాలర్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులు పెట్టేందుకు , గ్లోబల్ ఇన్వెస్టింగ్ సంస్థ బ్రూక్‌ఫీల్డ్, యాక్సిస్ ఎనర్జీ ప్రమోట్ చేసిన క్లీన్ ఎనర్జీ ప్లాట్‌ఫారమ్ ఎవ్రెన్ ముందుకొచ్చింది. బ్రూక్‌ఫీల్డ్ , యాక్సిస్ యాజమాన్య బృందం ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుతో పాటు గౌరవ ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో దశలవారీగా 3500 మెగావాట్ల సోలార్, 5500 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎవ్రెన్ సంస్థ ప్రతినిధులు వెల్లడిరచారు. వీటిలో 3000 మెగావాట్ల ప్రాజెక్టులకు - మిగతా3లో

# లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా ముందుకు అడుగులు

**విజయవాడ :** నగరంలో బీజేపీ సభత్వ నమోదు కార్యక్రమం బుధవారం ఉదయం ప్రారంభమైంది. సభ్యత్వ నమోదుపై అవగాహన సమావేశాన్ని ఏపీ బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదు కార్యక్రమం అనేది మన బాధ్యత అని.. లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి బాధ్యత అందరి మీద ఉందన్నారు. పాశ్చాత్య ఆలోచన ధోరణికి స్వస్తి పలికెందుకు బీజేపీ ఆవిర్భావం అయ్యిందన్నారు. బీజేపీ ఆవిర్భావం నుంచి ఒక సిద్ధాంతంతో, కార్యకర్త బలంతో ముందుకు వెళ్తోందని చెప్పారు. 1984 లో పార్లమెంట్ సభల్లో ఇద్దరితో మొదలైన ప్రయాణం ప్రస్తుతం దేశ అభివృద్ధి కొరకు బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భారతీయ సంస్కృతి విధి విధానాలతో బీజేపీ పని చేస్తుందన్నారు. మోదీ నాయకత్వంలో సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సిద్ధాంతంతో ముందుకు వెళ్తోందన్నారు. ఈ సిద్ధాంతం అనేది మన లక్ష్యాన్ని చేరుకునే విధంగా ఉంటుందన్నారు.




కొన్ని రాష్ట్రాల్లో గెలవలేకపోయినా ఆయా రాష్ట్రాల అభివృద్ధి కొరకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కరోనా ఉన్న సమయంలో బీజేపీ కార్యకర్తలు ప్రజలకు దగ్గరగా ఉండి సేవని అందించారని గుర్తుచేశారు. కార్యకర్తలే బీజేపీకి బలమన్నారు. రాష్ట్రంలో 37 లక్షల వరకు సభ్యత్వం ఉన్నారన్నారు. మోదీ ఆధ్వర్యంలో భారతదేశం అతి పెద్ద ఐదోవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని వెల్లడించారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అమలు చేయగలుగుతున్నామన్నారు. మూడో ఆర్థిక శక్తిగా ఉంటే ఇంకా ఎక్కువుగా పేదల కోసం పని చేస్తామని ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి పేర్కొన్నారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితో పాటు ఉత్తర్ ప్రదేశ్ మాజీ మంత్రి ప్రయాగ్ రాజ్, ఎమ్మెల్యే సిద్దార్ధ నాథ్ సింగ్, అరవింద్ మీనన్ (రాష్ట్ర బిజెపి సభ్యత్వ ఇంచార్జి ) మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, సోము వీర్రాజు, బీజేపీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. సభ్యత్వ నమోదుపై క్యాడర్‌కు బీజేపీ కేంద్ర, రాష్ట్ర ముఖ్య నాయకులు దిశా నిర్దేశం చేశారు. మూడు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ చేస్తోంది. ఏపీలో బీజేపీ ఎమ్మెల్యేల గెలుపుతో సభత్వ నమోదుపై బీజేపీ అగ్రనాయకత్వం ప్రత్యేక దృష్టిసారించింది. ఈ ఐదు సంవత్సరాలలో ఏపీలో పార్టీ బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు చేపట్టింది.

# భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ

-మొదటిపేజీ తరువాయి

పోలీసు శాఖ పనిచేయాలని.... పూర్తి స్థాయి శాంతి భద్రతలతో మళ్లీ ప్రశాంతమైన రాష్ట్రంగా ఏపీ కనిపించాలని సీఎం అన్నారు. రాజకీయ ముసుగులో ఎవరైనా అరాచకాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని సీఎం అన్నారు. శాంతి భద్రతలు కాపాడే విషయంలో, నేరాల విచారణ, నేరస్తులకు శిక్షల విషయంలో అధికారులు ఫలితాలు కనిపించేలా పనిచేయాలని సూచించారు.

**గత ప్రభుత్వంలో 46 శాతం పెరిగిన నేరాలు..**

గత పదేళ్లలో పోలీసు శాఖలో నెలకొన్న పరిస్థితులపై అధికారులు వివరించారు. 2014%-%19 పోల్చితే 2019%-%24లో క్రై ం రేట్ 46 శాతం పెరిగిందని అధికారులు వివరించారు. 2014%-%19 తో పోల్చుకుంటే 2019%-%23 మధ్యకాలంలో మహిళలపై నేరాలు 35.91 శాతం, మహిళల అదశ్యం కేసులు 84.83 శాతం, సైబర్ నేరాలు 134.43 శాతం పెరిగాయని తెలిపారు. అలాగే గంజాయి, డ్రగ్స్ కేసులు 107.89 శాతం, చిన్న పిల్లలపై నేరాలు 151.88 శాతం పెరిగాయని వెల్లడించారు. గత ప్రభుత్వ తీరుతో పోలీసు శాఖ ఎలా నిర్వీర్యమైందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలీసు శాఖలో ఆయా విభాగాలకు ఇవ్వాల్సిన చిన్న చిన్న ఆర్థిక మొత్తాలను కూడా చెల్లించకపోవడం వల్ల పోలీసులు, పోలీసు శాఖ ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ప్రభుత్వం దష్టికి తీసుకొచ్చారు. పోలీసు శాఖ వద్ద 143 డ్రోన్లు ఉంటే అందులో 88 పనిచేస్తున్నాయని తెలిపారు. బాడీ వోర్న్ కెమేరాలు 1250 ఉంటే 444 మాత్రమే పనిచేస్తున్నాయని వివరించారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంలో 1180 కెమేరాలకు గాను కేవలం 317 మాత్రమే పనిచేస్తున్నాయని, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న 14,712 సీసీ కెమేరాల్లో 2371 కెమేరాలు పనిచేయడం లేదని వివరించారు. ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం కూడా పనిచేయడం లేదని తెలిపారు. వీటన్నింటినీ తిరిగి వాడుకలోకి తెచ్చేందుకు అవసరమైన రూ. 30 కోట్లు నిధులు కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. యాన్యువల్ మెయింటనెన్స్ ఛార్జీలు చెల్లించకపోవడం వల్ల చాలా సేవలు అందుబాటులో లేకాండా పోయాయని....వీటి వల్ల నేర విచారణలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. పోలీసు విభాగంలో 2014%-%19 మధ్య 5215 వాహనాల కొనుగోలుకు రూ.221.8 కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.67.3 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. కాలం చెల్లిన వాహనాలతో పోలీసు శాఖ ఇబ్బంది పడుతోందని...ప్రస్తుతం 2812 వాహనాల కోసం రూ.281 కోట్లు బడ్జెట్ అవసరమని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**నిధులు విడుదలకు సీఎం అంగీకారం..**

పోలీసు శాఖను మళ్లీ గాడిలో పెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయా వ్యవస్థల్లో



పరికరాల నిర్వహణ ఖర్చులకు ఎప్పటి నుంచో పెండింగులో ఉన్న రూ.10 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా సీసీ కెమేరాల ఏర్పాటులో పెండింగులో ఉన్న రూ.11 కోట్ల బిల్లులు కూడా మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పోలీస్ శాఖను ఆధునికీకరించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వాటాగా రూ.61 కోట్లు విడుదల చేయడానికి కూడా సీఎం ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వం పోలీసులను క్షక్ష సాధింపులకు, ప్రజల, రాజకీయ పార్టీల అణిచివేతకు ఉపయోగించుకుంది కానీ.....పోలీసు శాఖ సామర్థ్యం మాత్రం పెంచేలేదని అన్నారు. నేర పరిశోధనలో కీలకమైన ఫింగర్ ప్రింట్ వంటి విభాగాలకు, పరికరాలకు కనీసం రూ.10 కోట్లు యాన్యువల్ మెయింటనెన్స్ చార్జెస్ చెల్లించకపోవడంపై ముఖ్యమంత్రి విస్మయం వ్యక్తం చేశారు. పోలీసు శాఖను మళ్లీ గాడిన పెడతామని.....రాష్ట్ర స్థాయి అధికారుల నుంచి కింద పనిచేసే ఎస్ఐ వరకు మార్పు కనిపించాలని సీఎం స్పష్టం చేశారు. మహిళలపై హింస విషయంలో చాలా కఠినంగా ఉండాలి. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అనేది నేరస్తులకు అర్థం కావాలి అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో గంజాయి సాగు, సరఫరా, వాడకం విపరీతంగా పెరిగిందని.. డ్రోన్స్ ను వినియోగించి గంజాయి పంట ఎక్కడ ఉందో గుర్తించి నాశనం చేయాలని అన్నారు. రాష్ట్రంలో, గంజాయి డ్రగ్స్ అనే మాట వినిపించకూడదని అన్నారు. గంజాయి లేని రాష్ట్రం కోసం ఉత్పత్తి, సరఫరా, వాడకం మధ్య ఉన్న చైన్ తెంచడం ద్వారా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెలలో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీలు చేద్దామని...ఈ కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటానని సీఎం అన్నారు. గంజాయి విషయంలో ప్రజలను చైతన్యపరచాల్సిన అవసరముందని సీఎం అన్నారు. నేరాల విచారణ విషయంలో అసలత్వాన్ని, ఆలస్యాన్ని సహించేది లేదని......నేరం జరిగిన వెంటనే క్లూస్ టీం, ఫోరెన్సిక్ బందాలు ఎందుకు వెళ్లడం లేదని సీఎం ప్రశ్నించారు. ఇకపై ఈ పరిస్థితి మారాలన్నారు. నేరం జరిగిన చోట వేగంగా పోలీసులు స్పందిచకపోతే...తానే స్వయంగా కొన్ని ఘటనలకు వెళ్లి విచారణను పర్యవేక్షిస్తానని సీఎం స్పష్టం చేశారు. సైబర్ క్రై ం ను ఎదుర్కోవడానికి నిపుణులతో చర్చించాలని...అవసరమైతే కొత్త చట్టాలు కూడా తీసుకొద్దామని చెప్పారు. ప్రతి జిల్లాలో ఒక సైబర్ పోలీస్ స్టేషన్ పెట్టాలని సిఎం అన్నారు. ఇన్వెస్టిగేషన్ చార్జెస్ కింద కొంత మెత్తం విచారణ అధకారులకు ఇచ్చే విధానాన్ని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారభించారని.... ఇప్పుడు దాన్ని మళ్లీ పునరుద్దరించాలని అధికారులు కోరగా దానికి సీఎం అంగీకరించారు. వీటితో పాటు గ్రేహౌండ్స్ సెంటర్, ఏపి పోలీసు అకాడమీ, ఏపి స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ పోర్స్ సెంటర్, ఎపి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు స్థితిగతులను అధికారులు వివరించారు. కేంద్ర నుంచి వీటికి రావాల్సిన నీధులు తెచ్చుకుని వెంటనే పనులు మొదలు పెట్టాలని సీఎం అదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో విషయంలో ఏం చర్యలు తీసుకుంటున్నారు అనే ప్రణాళికతో రావాలని సీఎం ఆదేశించారు. వాహనాల ఫిట్ నెస్ విషయంలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ విషయంలో వాహనదారులను వేధించినట్లు కాకుండా.... ప్రజల రక్షణ కు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం అయ్యేవారిని వదిలిపెట్టవద్దని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో కఠినంగా ఉండాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానం

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే రాష్ట్రంలో శంకుస్థాపన జరిగిందని, 2026 చివరి నాటికి ఆ ప్రాజెక్టులు ప్రారంభమవుతాయని తెలిపారు. పునరుత్పాదక ఇంధన పెట్టుబడుల ప్రణాళికలే గాక, ఇంటిగ్రేటెడ్ మాడ్యూల్ తయారీ, పంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ స్టోరేజ్, ఈ - మొబిలిటీ, గ్రీన్ అమ్మోనియా వంటి వాటిలో రాష్ట్రంలో అదనపు అవకాశాలను ఎవ్రెన్ అన్వేషిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనువైన విధానాలను అమలుచేస్తోందని , పెట్టుబడిదారులకు, ప్రజలకు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో సమయానుకూల అనుమతులతో పాటు పారదర్శకతను ప్రోత్సహించేందుకు, రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తుందన్నారు. ఇంధన రంగం లో పెట్టుబడులను సాకారం చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో నూతన అవ కాశాలకు, ఉద్యోగ కల్పనకు , స్థిరమైన అభివృద్ధి సాధించేందుకు పుష్కలంగా అవకాశాలున్నాయన్నారు. సౌర, పవన ఇంధన వనరులతో పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ఏపీలో అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు . సోలార్ పార్కులు, రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్‌లు, పంప్డ్ హైడ్రో స్టోరేజీ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు తీసుకుంటోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. సుమారు 1 ట్రిలియన్ యు ఎస్ డాలర్ల తో ప్రపంచవ్యాప్తంగా 2,40,000 మంది ఉద్యోగులతో ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్ లో బ్రూక్‌ఫీల్డ్ గ్లోబల్ లీడర్‌గా ఉందని బ్రూక్ ఫీల్డ్



అధికారులు తెలిపారు. బ్రూక్‌ఫీల్డ్ రెన్యూవబుల్స్ పునరుత్పాదక ఇంధనాన్ని , ప్రపంచ ఇంధన పరివర్తన , వాతావరణ పరివర్తన కు సంబందించిన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడానికి 100 బిలియన్ యూఎస్ డాలర్లతో ఐదు ఖండాలలో విస్తరించి ఉన్న హైడ్రో, పవన, సౌర, స్టోరేజి , విద్యుత్ పంపిణి వంటి వాటిలో 7,000 కంటే ఎక్కువ విద్యుత్ ఉత్పాదక సౌకర్యాలలో 33,000 మెగావాట్లకు మించి ఉత్పాదక సామర్థ్యం కలిగి ఉందన్నారు. బ్రూక్‌ఫీల్డ్ రెన్యూవబుల్స్ 5 ఖండాలలో విస్తరించి ఉన్న బహుళ పునరుత్పాదక సాంకేతికతలలో 155,000 మెగావాట్ల గ్లోబల్ డెవలప్మెంట్ పైప్‌లైన్‌ను కలిగి ఉందన్నారు. బ్రూక్‌ఫీల్డ్ సంస్థ, దశాబ్దానికి పైగా నైపుణ్యం కలిగిన క్లీన్‌టెక్ కంపెనీ అయిన యాక్సిస్ ఎనర్జీ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పరుచుకుందని , 2019లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసి , 1.8 జీడబ్ల్యూ సౌర, పవన ప్రాజెక్టులను విజయవంతంగా అభివృద్ధి చేసిందని తెలిపారు. దేశంలో క్లీన్ ఎనర్జీ ఇన్వెస్ట్‌మెంట్‌లను ముందుకు తీసుకు వెళ్లేందుకు బ్రూక్‌ఫీల్డ్ మరియు యాక్సిస్ ఎనర్జీ మధ్య 51:49% హెూల్డింగ్ తో ఎవ్రెన్ సంస్థను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఉద్యోగాల కల్పన , పన్ను సహకారం ద్వారా రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ఈ పెట్టుబడులు ఎంతగానో తోడ్పడతాయని, ఈ పెట్టుబడి ప్రణాళికలు ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం , ప్రపంచ ఇంధన పరివర్తనకు సహాయపడడంలో ఎవ్రెన్ నిబద్ధతను తెలియచేస్తుందని , అలాగే క్లీన్ ఎనర్జీ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను వారి ప్రధాన గమ్యస్థానంగా మారుస్తుందని బ్రూక్‌ఫీల్డ్ అధికారులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ లతో సమావేశం అయిన వారిలో బ్రూక్ ఫీల్డ్ మేనేజింగ్ డైరెక్టర్లు నావల్ సైనీ, ముర్తాష్ మనీక్షణ, ఎవ్రన్ సంస్థ ఎండీ రవి కుమార్ రెడ్డి, సీఈఓ సుమన్ కుమార్, యాక్సిస్ సీఈఓ శ్రీ మురళి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డీవీవీ సత్య ప్రసాద్‌లు ఉన్నారు.

## బొత్స సత్యనారాయణకు జగన్ అభినందనలు

**ఎమ్మెల్సీగా బొత్స ఏకగ్రీవ ఎన్నిక**

**బొత్సతో ప్రమాణస్వీకారం చేయించిన మండలి ఛైర్మన్ మోషేన్ రాజు**

**జగన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బొత్స**

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ దూరంగా ఉంది. ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు. శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు తన చాంబర్ లో ఈరోజు బొత్సతో ప్రమాణస్వీకారం చేయించారు. మరోవైపు వైసీపీ అధినేత జగన్ క్యాంపు కార్యాలయంలో ఆయనను బొత్స మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చినందుకు జగన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బొత్సకు జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణస్వీకారం చేసేముందు జగన్ ను బొత్స కలిశారు. బొత్స ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, ఎమ్మెల్యేలు మత్స్యలింగం, విశ్వేశ్వరరాజు, విశాఖ జెడ్పీ ఛైర్ పర్సన్ జల్లి సుభద్ర, మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, కురసాల కన్నబాబు, బూడి ముత్యాలనాయుడు, అవంతి శ్రీనివాస్, కారుమూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, అదీప్ రాజ్, కడుబండి శ్రీనివాసరాజు, తిప్పల నాగిరెడ్డి తదితరులతో పాటు పలువురు ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## మీకు చెబితే అర్థం కాదా



**న్యూఢిల్లీ :** తెలంగాణలోని ఓటుకు నోటు కేసులో సుప్రీంకోర్టుకు వెళ్లిన మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్టా రెడ్డికి గట్టి షాక్ తగిలింది. ఆయన వేసిన రెండు పిటిషన్లను ధర్మాసనం కొట్టేసింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు పాత్రపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేస్తూ.. ఆళ్ల రామక్రిష్టారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను ధర్మాసనం కొట్టేయడమే కాకుండా ఆళ్ల రామక్రిష్ణా రెడ్డిని కూడా మందలించింది. ఆ విషయంలో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు సమర్థించింది. తెలంగాణలో పదేళ్ల క్రితం జరిగిన ఓటుకు నోటు కేసులో టీడీపీ చీఫ్ చంద్రబాబును కూడా నిందితుడిగా చేర్చాలని కోరుతూ మంగళగిరి వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్టారెడ్డి గతంలో సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ వేశారు. ఈ కేసు విచారణను సీబీఐకు అప్పగించాలని, తద్వారా కేసులో పారదర్శకత పెరుగుతుందని మరో పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఇప్పటికే సుప్రీంకోర్టు ఎన్నోసార్లు విచారణ జరిపి వాయిదా వేస్తూ వచ్చింది. తాజాగా వాటిని కొట్టేస్తూ తీర్పు ఇచ్చింది. ఓటుకు నోటు కేసులో వైసీపీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ఓటుకు నోటు కేసులో సీబీఐ విచారణను కోరుతూ ఆయన పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. రాజకీయంగా కక్షలు ఉంటే బయట చూసుకోవాలని... కోర్టులను వేదికగా చేసుకోవద్దని సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించింది. రాజకీయంగా బలం ఉంటే మళ్లీ పోటీ చేసి గెలవాలని ఆళ్ల రామకృష్ణారెడ్డికి హితవు పలికింది. ఈ సందర్భంగా పిటిషనర్‌కు ఉన్న అర్హత, రాజకీయ నేపథ్యంపై ధర్మాసనం ఆరా తీసింది. పిటిషనర్‌కు హెచ్చరికలు జారీ చేసింది. దాదాపు పదేళ్ల క్రితం రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనంగా మారిన ఓటుకు నోటు కేసుపై ఆళ్ల సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈ కేసులో చంద్రబాబును నిందితుడిగా చేర్చాలని, కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని వేసిన రెండు పిటిషన్లను సుప్రీంకోర్టు ఈరోజు డిస్మిస్ చేసింది.

## జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దు

-మొదటిపేజీ తరువాయి

తమ వాదనలు వినిపించారు. అనంతరం కోర్టు తన నిర్ణయాన్ని ఈ నెల 27కు వాయిదా వేసింది. విదేశీ పర్యటనకు అనుమతినివ్వాలని కోరుతూ జగన్, వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి వేర్వేరుగా నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై నిన్న విచారణ జరిగింది. యూకేలో చదువుతున్న కుమార్తె వద్దకు వెళ్లేందుకు జగన్ అనుమతి కోరగా.. యూకే, స్వీడన్, యూఎస్ వెళ్లేందుకు అనుమతినివ్వాలని విజయసాయి కోరారు. అక్రమాస్తుల కేసులో జగన్, విజయసాయిరెడ్డి ఏ1, ఏ2 నిందితులుగా ఉన్నారు. నిన్న వాదనల అనంతరం విచారణను నేటికి వాయిదా వేసింది. నేడు జరిగిన విచారణ అనంతరం జగన్ పిటిషన్ పై నిర్ణయాన్ని కోర్టు ఈ నెల 27కు వాయిదా వేసింది.

## ఉచిత బస్సు 260 కోట్లు భారం!




-మొదటిపేజీ తరువాయి

కొత్త బస్సులు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు. ప్రస్తుతం ఆర్టీసీలో 10వేల బస్సులు ఉన్నాయి. వాటిలో సొంత బస్సులు 8,220. మిగిలినవి అద్దె బస్సులు. కొంతకాలం కిందట 1,480 కొత్త బస్సులు కొనుగోలు చేశారు. అటు చాలాకాలంగా ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలు లేకపోవడం, అదే సమయంలో పదవీ విరమణలు జరగడంతో ఆర్టీసీలో డ్రైవర్ల కొరత ఏర్పడింది. అందుకే కొత్తగా 3,500 మంది వరకు డ్రైవర్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉంటుందని అధికారులు తమ వేదికలో పేర్కొన్నారు. ఇక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే ఆర్టీసీ నెలకు రూ.250 నుంచి రూ.260 కోట్ల వరకు ఆదాయం కోల్పోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆర్టీసీకి ప్రతినెలా వచ్చే ఆదాయంలో 25 శాతం వరకు అంటే రూ.125 కోట్ల వరకు ప్రభుత్వానికి వెళ్తోంది. ఇకపై ఆ మొత్తంతో పాటు మిగిలిన రూ.125 నుంచి రూ.135 కోట్లను అదనంగా సర్కారే భరించాల్సి ఉంటుంది. కాగా, గత ఎన్నికల్లో కూటమి ప్రధాన హామీల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్టీసీ అధికారులు కర్ణాటక, తెలంగాణలో ఉచిత ప్రయాణంపై అధ్యయనం చేసిన వివరాలను తెలియజేయనున్నారు. వాటి ఆధారంగా రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే కలిగే లోటుపాట్లను సీఎం అధికారులతో చర్చించి దిశానిర్దేశం చేయనున్నారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



- కష్ట పడంది ఏది రాదు
- కష్ట పడితే వచ్చింది ఎప్పటికి పోదు
- జిల్లా రిజిస్ట్రార్ టి ఉపేంద్రరావు

# ఆయన పట్టుదల శిఖరమంత

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఆగస్టు 21)

సబ్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి అంచెలంచెలుగా ఎదిగారు. కష్టాలొస్తే బెదిరిపోలేదు. కన్నీల్లొస్తే కుంగిపోలేదు. ధైర్యంగా అడుగు ముందుకేశారు. ఉన్నత స్థానాలు అందుకోగలమనే నమ్మకంతో సాగారు. లక్ష్యతీరాలకు చేరుకున్నారు. అవును ఆయన జిల్లా అధికారి. అయినప్పటికీ నిగర్వి. శాంతి స్వభావుడు. ఆయన కోసం పని మీద ఎవరు వెళ్లినా తాను జిల్లా అధికారిని అనే గర్వం చూపకుండా ఆప్యాయంగా పిలుస్తారు. వారు చెప్పే సమస్యను సావధానంగా వింటారు. సమస్య పరిష్కారమయ్యే మార్గం చూపుతారు. అందుకే ఆయనంటే అందరికీ ఇష్టం. ఆయనే జిల్లా రిజిస్ట్రార్ టి ఉపేంద్రరావు. ఆయనను షణ్ముఖ వెలుగు బ్యూరో కలిసిన సందర్భంగా పలు విషయాలు తెలిపారు. జిల్లా సమస్యల పైనా మాట్లాడారు. ఈ నేపథ్యంలో జిల్లా రిజిస్ట్రార్ టి ఉపేంద్రరావు పై షణ్ముఖ వెలుగు అందిస్తున్న ప్రత్యేక కథనం.

### బాల్యం, చదువు సాగిందిలా..

శ్రీకాకుళం జిల్లాలోని నెమ్మాడ గ్రామంలో 1969వ సంవత్సరంలో ఉమ్మడి కుటుంబంలో టి ఉపేంద్రరావు జన్మించారు. చిన్నతనం నుండి నిబద్ధత, క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగిన వాతావరణంలో పెరిగారు. ప్రతి రోజూ ఆ గ్రామంలోని గ్రంధాలయానికి వెళ్లడం, పుస్తకాలతో పాటు దినపత్రికలు చదవడం అలవాటు చేసుకున్నారు. చదువుతో పాటు ఆటల్లోనూ ప్రావీణ్యం సంపాదించారు. పాఠశాలలో జరిగిన ప్రతి పరీక్షల్లోనూ ప్రధమ స్థానంలో నిలిచి ఉపాధ్యాయుల చేత శభాష్ అనిపించుకున్నారు. చిన్నతనంలో ఆయన నేర్చుకున్న కృషి, క్రమ శిక్షణ, పట్టుదలలే ఆయన్ను మంచి స్థానానికి తీసుకెళ్లగలిగాయి. 1992లో ఆంధ్రా యూనివర్శిటీ నుండి భౌతిక శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పట్టా పొంది ఆరు సంవత్సరాల పాటు లెక్చరర్‌గా పని చేశారు. అదే సమయంలో గ్రూప్ 2 పరీక్షలకు ప్రిపేర్ అయి 1999వ సంవత్సరంలో గ్రూప్ 2 పరీక్షలు రాశారు. అందులో ఉత్తీర్ణత సాధించి 2005వ సంవత్సరంలో జోన్ 1లో సబ్ రిజిస్ట్రార్‌గా ఉద్యోగం పొందారు.



### ఉద్యోగ విధి నిర్వహణలో..

సబ్ రిజిస్ట్రార్‌గా విధి నిర్వహణలో ఆయన ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ 16 సంవత్సరాల పాటు వివిధ ప్రాంతాల్లో, వివిధా హోదాల్లో నిర్విరామంగా, నిజాయితీగా సేవలు అందించారు. ప్రతియేటా ఉన్నతాధికారులతో ప్రశంసలు పొందడమే తప్ప మాట పడని అధికారిగా గుర్తింపు పొందారు. ఆయన ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ప్రతి ప్రాంతంలోనూ బదిలీ పై వెళ్తున్న సమయంలో ఆ ప్రాంత రైతులు, ప్రజలు, తోటి ఉద్యోగులు బాధపడుతూ పంపేవారంటే ఆయన ఆ ప్రాంతానికి ఎలాంటి సేవలు చేసి ఉంటారో ఇట్టే అర్ధమవుతుంది.

### సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ..

ఒకవైపు విధి నిర్వహణలో బీజీగా ఉన్నప్పటికీ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఆయన ముందుండే వారు. ఎవరైనా పేదలు ఆనారోగ్యంతో లేదా తమ బిడ్డల పెళ్లిళు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటే అటువంటి వారికి ఆర్ధిక సహాయం అందించేవారు. చదువులో ప్రతిభ కనబరుస్తూ ఆర్ధిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్ధుల సమాచారం ఆయన దృష్టికి వస్తే ఆదుకునేవారు. ఆర్ధికంగా చేయూతనందించేవారు. ఇలా దానాలు చేయడంలో వెన్నుముక లేని చేయిగా తోటి ఉద్యోగులు ఆయనను అభిమానిస్తారు.

### జిల్లా రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొంది..

2021వ సంవత్సరంలో జిల్లా రిజిస్ట్రార్‌గా పదోన్నతి పొందిన ఉపేంద్రరావు కృష్ణా జిల్లాలో తన ప్రస్థానం ప్రారంభించి గత సంవత్సరం ప్రకాశం జిల్లాకి బదిలీ పై వచ్చి ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ అధికారులకు అండగా ఉంటూ వారికి తెలియని విషయాలపై అవగాహన కల్పిస్తూ అందరితో కలివిడిగా ఉంటున్నారు. ఆయన సామరస్య వాతావరణం ఇష్టపడతారు. నోరు మంచిదైతే, ఊరు మంచిదవుతుంది అనే నానుడి ఆయన్ని చూస్తే తప్పక నిజమనిపిస్తుంది. దానికి ఆయన తను పెరిగిన ఊరు, తమ ఉమ్మడి కుటుంబ నేపథ్యం కారణం అంటారు. ఎంతో సౌమ్యంగా ఉండే ఉపేంద్రరావు విధి నిర్వహణలో మాత్రం చాలా ఖచ్చితంగా, కఠినంగా వ్యవహరిస్తారు. క్రమశిక్షణ లోపిస్తే వ్యవస్థ పాడై పోతుందని, కొన్నిసార్లు కఠినంగా వ్యవహరిస్తారు.

### యువతలో పట్టుదాల పెరగాలి..

నిరుద్యోగ యువతలో పట్టుదల పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎవరైతే క్రమం తప్పకుండా సంవత్సరం పాటు దినపత్రికలు చదవడం అలవాటు చేసుకుంటారో వారు ఖచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగం పొందుతారు. ప్రకాశం జిల్లా ప్రజలు చాలా మంచి వారు. అందరితో ఆప్యాయతగా ఉంటారు. అందుకే ఇక్కడ తన సొంత గడ్డలా అనిపిస్తోంది. ఉద్యోగ విరమణ అనంతరం తన సొంత ఊరిలో స్థిరపడి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ తమ ఇంటి వ్యాపారాన్ని కొనసాగిస్తానని జిల్లా రిజిస్ట్రార్ టి ఉపేంద్రరావు తెలిపారు.



## రైతాంగ ప్రయోజనాలకు

# రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ముఖ్యమంత్రి సోమశిల పర్యటన జిల్లా రైతాంగానికి మేలు
- సోమశిల జలాశయ అభివృద్ధి పనులు వేగవంతం చేస్తాం
- పర్యాటక కేంద్రంగా సోమశిల అభివృద్ధికి చర్యలు
- గత ప్రభుత్వానికి ప్రాజెక్టుల పట్ల అవగాహన, చిత్తశుద్ధి లేదు
- కనీసం పోలవరం ప్రాజెక్టును కూడా ఐదేళ్లలో పట్టించుకోలేదు
- గత ప్రభుత్వ నష్టాలను ఒక్కొక్కటి సరిచేస్తూ రాష్ట్రంలో సుపరిపాలనకు సీఎం కృషి
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 21)

రైతాంగ ప్రయోజనాలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, జిల్లా ప్రజల జీవనాడి అయిన సోమశిల జలాశయాన్ని అధికారం చేపట్టిన 70 రోజుల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశీలించడం ఇందుకు నిదర్శమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఉదయం నగరంలోని సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే డి.వి.కృష్ణారెడ్డితో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోమశిల జలాశయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకస్మికంగా పరిశీలించి పనులకు నిధులు మంజూరు చేయడం పట్ల అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. సీఎం పర్యటనతో సోమశిల జలాశయ అభివృద్ధి పనులు త్వరలోనే మొదలుకానున్నాయన్నారు. అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే సోమశిల జలాశయ భద్రతపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రాష్ట్రంలోని రెండు భారీ జలాశయాల్కెన సోమశిల, కండలేరు జలాశయాలు జిల్లాలోనే ఉండడం జిల్లాకు గర్వకారణమన్నారు. జిల్లా అవసరాలతో పాటు చెన్నై, (తరువాయి 4లో...)

# సంక్షేమ పథకాల ప్రయోజనాలు

- గిరిజనులకు పూర్తి స్థాయిలో దక్కేలా దృష్టి పెట్టాలి
- జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్ట్ 21)

అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన గిరిజనులందరికీ పూర్తి స్థాయిలో (తరువాయి 4లో...)

# వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదల లక్ష్యంగా పని చేయాలి

## కలెక్టర్ తమీమ్ ఆన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదలే లక్ష్యంగా క్షేత్రస్థాయి అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ దిశగా రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలని ఆమె చెప్పారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణతో కలసి బుధవారం వ్యవసాయ శాఖపై ప్రకాశం భవనంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో సాగు, ప్రకృతి వ్యవసాయ స్థితిగతులను, జిల్లా వనరుల కేంద్రం (డిఆర్‌సి) ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను సంబంధిత శాఖల ఉన్నతాధికారులు (తరువాయి 4లో...)

# రైతాంగ ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది



తిరుపతి జిల్లా ప్రజల అవసరాలకు ఈ జలాశయాల ద్వారా నీటిని అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పోలవరం జలాశయంతో పాటు ఈ జలాశయాలను నిర్లక్ష్యం చేశారన్నారు. పట్టిసీమ నుంచి జలాలను తీసుకొచ్చే ప్రయత్నం గత ఐదేళ్లలో చేయలేదన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి.. నీటిని రాయలసీమకు పూర్తిగా ఇవ్వలేదన్నారు. అన్నమయ్య డ్యాం తెగిపోవడంతో ఆ నీరంతా సోమశిల కు వచ్చి చేరిందని, దీంతో భారీగా నీటిని విడుదల చేయడంతో ఆఫ్రాన్ దెబ్బతిందన్నారు. గత మూడేళ్లుగా సోమశిల జలాశయానికి మరమ్మతులు చేయాలని చెబుతూనే ఉన్నా పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఆ కల నెరవేరుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా వచ్చి జలాశయాన్ని పరిశీలించారన్నారు. సోమశిల జలాశయ గేట్లు పాడయ్యాయని, ఇది మరో అన్నమయ్య డ్యాం లాగా మారుతుందని పోరాటం చేశామన్నారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సోమశిల.. కండలేరు.. జలాశయాలను సందర్శించారన్నారు. వంద రోజుల్లో అభివృద్ధి పనులు చేయాలని నిర్ణయించాం..కానీ 70 రోజుల్లోనే ముఖ్యమంత్రి భద్రతను కూడా పక్కనబెట్టి జలాశయాన్ని సందర్శించి, సత్వరమే ఆఫ్రాన్ మరమ్మతు పనులు చేయాలని ఆదేశించారన్నారు. ఈ సెప్టెంబరులోగా 25వేల నుంచి 30 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీటు వేయాలని అధికారులను సీఎం ఆదేశించాలన్నారు. 2025 మార్చిలోగా 37వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. క్రస్టుగేట్లతోపాటు గ్రీజు పెట్టేందుకు ఇతర మరమ్మతులకు నిధులను విడుదల చేస్తామని చెప్పారు. ఇందుకు అవసరమైన రూ.2.42 కోట్లను సీఎం విడుదల చేస్తామని చెప్పారన్నారు. అవసరమైతే షార్ట్ టెండర్ల ద్వారా పనులు చేపట్టాలన్నారు. సోమశిల నుంచి కండలేరుకు నీరు అందించే కుడివైపు హెడ్ రెగ్యులేటర్ మరమ్మత్తుల కోసం రూ.5.40 కోట్లను మంజూరు చేశారన్నారు. సౌత్ ఫీడర్‌లో కెనాల్ స్లూయిస్‌లన్నీ రిపేర్లు చేయడానికి రూ.18లక్షలు మంజూరుకు సీఎం అనుమతులు ఇచ్చినట్లు మంత్రి ఆనం చెప్పారు. సోమశిల కుడి రిటైనింగ్ వాల్ మరమ్మతులకు రూ.9.50 కోట్లతో ప్రతిపాదనలు పంపగా, ఆ పనులు కూడా మొదలుపెట్టాలని సీఎం చెప్పారన్నారు. సోమశిలకు శ్రీశైలం జలాశయం నుంచి నీరు వస్తోందని, ఇప్పటికే 26 టి.ఎం.సి.ల కు నీటి నిల్వ చేరిందన్నారు. కండలేరులో నీరు లేకపోవడంతో సోమశిల నుంచి 2 వేల క్యూసెక్కుల నీటిని కండలేరు ద్వారా తిరుపతికి విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఆనం సంజీవరెడ్డి హైలెవెల్ కెనాల్ పనులు నిలిచిపోయాయన్నారు. మొదటి దశ కాకుండానే రెండో దశ పనులు గత ప్రభుత్వ హయాంలో చేపట్టారన్నారు. అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకున్నారన్నారు.

ఆనం సంజీవరెడ్డి హై లెవెల్ కెనాల్ పనులు చేపట్టి పడమటి నాయుడు పల్లి, పొంగూరు రిజర్వాయర్లను పూర్తి చేసి మెట్ట ప్రాంతంలోని 20వేల ఎకరాలకు ఈ ఏడాది సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి అధికారులు ఆదేశించారన్నారు. 500 కోట్లు ఈ హైలెవల్ కాలువ పనుల భూసేకరణ, రిజర్వాయర్ల నిర్మాణానికి ఖర్చు అవుతుందని, నిధులు విడుదల చేస్తామని పనులు మొదలుపెట్టాలని అధికారులకు సీఎం ఆదేశాలిచ్చారన్నారు. అలాగే సోమశిల పర్యటనలో ప్రజలతో ప్రజావేదిక నిర్వహించిన సీఎంకు పలువురు తమ ప్రాంతానికి 30 పడకల ఆసుపత్రి, వెటర్నరీ ఆసుపత్రి మంజూరు చేయాలని కోరగా, మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని చెప్పారు. అలాగే సోమశిలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అటవీశాఖ, టూరిజం, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించి సోమశిల టూరిజం అభివృద్ధికి నాంది పలికారన్నారు. సోమేశ్వర ఆలయ నిర్మాణానికి కూడా సీఎం భరోసా ఇచ్చారని మంత్రి చెప్పారు. నెల్లూరు, సంగం బ్యారేజీలకు గత ప్రభుత్వం పెట్టిన పేర్లను తొలగించడం సమంజసమే అని విలేఖర్ల ప్రశ్నకు సమాధానం చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో 90శాతం పనులు చేస్తే గత ప్రభుత్వ హయాంలో 10 శాతం పనులు కూడా చేయకుండా సంగం, నెల్లూరు బ్యారేజ్‌లను ప్రారంభించినట్లు చెప్పారు. రెండునెలల్లోనే తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు చర్యలు చేపట్టిందన్నారు. పెంచిన పింఛన్ల పంపిణీ, అన్న క్యాంటీన్లు, మెగా డిఎస్సీ, ఉచిత ఇసుక పంపిణీ వంటి హామీలను అమలు చేసినట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు. గత ప్రభుత్వానికి ప్రాజెక్టుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. గత ప్రభుత్వం చేసిన నష్టాలను ఒక్కొక్కటిగా పూడ్చుకుంటూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా రాష్ట్రంలో సుపరిపాలన అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. విజన్ వున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని, ప్రజల నుంచి సలహాలు తీసుకుని సుపరిపాలనకు కొత్త భాష్యం చెప్పిన సీఎం చంద్రబాబు అని కొనియాడారు.

**అన్నక్యాంటీన్లకు రూ.లక్ష విరాళం**

అన్న క్యాంటీన్ల డిపాజిట్ నిధికి నెల్లూరు హరనాధపురానికి చెందిన చినిగా శ్రీనివాసులురెడ్డి రూ.లక్ష విరాళాన్ని మంత్రి, ఎమ్మెల్యేలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మూడుపూటలా కడుపు నింపే గొప్పపథకం అన్న క్యాంటీన్లకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

పేదల కోసం తన వంతు సాయంగా రూ.లక్ష చెక్కును మంత్రి, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రభుత్వానికి అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చెక్కు అందజేసిన శ్రీనివాసులును మంత్రి, ఎమ్మెల్యేలు అభినందించారు.

# సంక్షేమ పథకాల ప్రయోజనాలు

దక్కేలా సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. పి.వి.టి.జి. గిరిజనుల అభివృద్ధికి 'ప్రధానమంత్రి జన్మన్ యోజన'లో భాగంగా సెప్టెంబరు మొదటి వారంలో దేశవ్యాప్తంగా వివిధ జిల్లాలలో ప్రత్యేక మెగా ఈవెంట్ను ప్రభుత్వం నిర్వహించనున్నది. వర్చువల్ విధానంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇందులో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో బుధవారం ఢిల్లీ నుంచి గిరిజన మంత్రిత్వశాఖ అధికారులు ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు ఐ.టి.డి.ఏ. ఏ.పి.ఓ. సురేష్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఆయా అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. పి.వి.టి.జి.ల జీవన స్థితిగతులు మార్చేలా ఆయా పథకాలను వాస్తవ స్ఫూర్తితో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులకు పక్కాగృహాలు నిర్మించడంతోపాటు ఆయా ప్రాంతాల్లో రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, వైద్య, విద్య, తాగునీరు, విద్యుత్, టెలిఫోన్ నెట్‌వర్క్ సదుపాయాలు మెరుగుపరచాల్సి ఉన్నందున ఈ దిశగా సమగ్రంగా నివేదిక రూపొందించాలని ఆమె చెప్పారు. కాగా, జిల్లాలో ఈ మెగా ఈవెంట్ దోర్నాలలో నిర్వహించాలని కలెక్టర్ ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, హౌసింగ్ పి.డి. పేరయ్య, ఐ.సి.డి.ఎస్. పి. డి. మాధురి, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, డి.ఎం.హెచ్.ఓ సురేష్ కుమార్, డిప్యూటీ డి.ఈ.ఓ. సుబ్బారావు, బి.ఎస్.ఎన్.ఎల్., పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదల లక్ష్యంగా పని చేయాలి

పవర్పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం అధిత ప్రాధాన్యం ఇస్తున్నందున క్షేత్రస్థాయి అధికారులు మరింత చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ-పంట రిజిస్ట్రేషన్లు, కౌలు రైతులకు సి.సి.ఆర్.సి. కార్డులు పంపిణీ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆమె చెప్పారు. ఈ క్రమంలో ఎలాంటి పొరపాట్లు కూడా జరగరాదని ఆమె స్పష్టం చేశారు. రైతు సేవాకేంద్రాల ద్వారా గ్రామ స్థాయిలో రైతులకు సిబ్బంది అందిస్తున్న సేవలను మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని అధికారులకు స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ అగ్రీల్యాబ్స్ ద్వారా అందుతున్న సేవల గురించి కూడా ఆమె ఆరా తీశారు. వచ్చే ఐదేళ్లలో జిల్లాలో వ్యవసాయ రంగం ఏవిధంగా అభివృద్ధి చెందాలో మండలాల వారీగా విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. భూగర్భ జలవనరులను అపరిమితంగా వినియోగించకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులతోనే సాగు చేసేలా అనువైన పంటల గురించి రైతులకు అవగాహన కల్పించాలని ఆమె చెప్పారు. ప్రకృతి సేద్యం కూడా పెరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఏ.పి.పి.ఎన్.ఎఫ్. ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి, మార్క్‌ఫెడ్ డి.ఎం. హరికృష్ణ, డి.ఆర్.సి. అధికారులు, వ్యవసాయ శాఖ ఏ.డి.లు, ఏ.ఓ.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాయు వారి పెళ్లి వేడుకలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్

**(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, ఆగస్టు 21)**

మండలంలోని మొగుళ్లూరుపల్లి గ్రామంలో రాయ రామచంద్రయ్య, గురవమ్మ కూమార్తె అంజలి వివాహ వేడుకలో కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయ బాలయ్య, తోక రాంబాబు, తెగడ రమణయ్య, బొల్లా నాగరాజు, రాయ రామకృష్ణ, రాయ చిన్నగరవయ్య, రాయ పెద్ద గుంటయ్య, కటికల వెంకటరత్నం, గోబ్బేళ్ల శ్రీను, రాజశేఖర్, బ్రహ్మయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





# నెల్లూరు ప్రజల మనోభావాలను అవమానించారు

## వైసీపీ నాయకులు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 21)**

1983లో తెలుగుదేశం పార్టీ బలోపేతనికి కృషి చేసి నెల్లూరు జిల్లాలో సాగు, తాగు నీరుకు సంబంధించిన అనేక ప్రాజెక్టుల నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన నాయకులు నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆయన ప్రజల కోసం జీవించిన మనిషి , రాజకీయాలలో నిస్వార్థంగా సేవ చేసి రాష్ట్రంలోనే నెల్లూరు జిల్లాకు మంచి గుర్తింపు తీసుకువచ్చిన ఘనత నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డిది అని వైసీపీ నాయకులు అన్నారు. మేకపాటి గౌతంరెడ్డి ఎంతో సౌమ్యుడని ఆనాటి ప్రతిపక్ష నేతతో సహ ప్రతి ఒక్కరూ ఆయన గురించి కీర్తించిన విషయం తెలిసిందే. మేకపాటి గౌతంరెడ్డి వివాద రహితుడిగా నెల్లూరు జిల్లా ప్రజల మన్నలను అందుకోవడంతో పాటు స్వల్ప కాలంలోనే నెల్లూరు జిల్లాలో ఒక మంచి నాయకుడిగా గుర్తింపు పొంది.. నెల్లూరు జిల్లా కీర్తిని రాష్ట్రవ్యాప్తంగా చాటిన విషయం తెలిసిందే. అలాగే సంఘం బ్యారేజ్, నెల్లూరు బ్యారేజ్ లను సకాలంలో పూర్తి చేయడానికి వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో మేకపాటి గౌతమ్ రెడ్డి పోషించిన పాత్ర అద్భుతమన్నది అందరికీ తెలిసిన విషయమే. గత ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో పదికి పది సీట్లు గెలుచుకున్న టిడిపి నేడు నెల్లూరు జిల్లా ప్రజలను అవమానించేలా నెల్లూరు, సంఘం బ్యారేజీలకు ఉన్న వారి ఇరువురి పేర్లను తొలగించడం జిల్లా ప్రజలను అవమానించినట్లే. ఈ విషయంలో ప్రభుత్వం మరొకసారి పునరాలోచించి.. వారి పేర్లను కొనసాగించేలా నిర్ణయం తీసుకుంటారని వైసీపీ ఆకాంక్షిస్తుందన్నారు. ప్రజల అభిప్రాయానికి భిన్నంగా మీరు వారి పేర్లను తొలగించినట్లయితే వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చాక వారి పేర్లను తిరిగి తప్పకుండా కొనసాగిస్తుందని పార్టీ తెలిపింది.

# టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుని కలిసిన ఎస్ఐ అనిల్‌కుమార్



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 21)**

మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పి అనిల్ కుమార్ బుధవారం యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో శాంతి భద్రతల విషయంలో, ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఎస్ఐకి సూచించారు.

# ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను కలిసిన మద్దిపాడు ఎస్ఐ శివ రామయ్య



**షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)**

నగరంలోని మంగమూరు రోడ్డులో సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్‌ను బుధవారం మద్దిపాడు ఎస్ఐ శివ రామయ్య వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్ఐకి మండలంలోని శాంతి భద్రతల విషయంలో ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా చర్యలు చేపట్టాలని, స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం చేయాలని సూచించారు.

# పొదిలి ఎస్ఐగా వేమన

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 21)**

పొదిలి ఎస్ఐగా వి వేమన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విఆర్‌లో ఉన్న వేమనను జిల్లా ఎస్పీ సాధారణ బదిలీల్లో భాగంగా పొదిలి పోలీస్ స్టేషన్‌కు కేటాయించారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు బుధవారం మధ్యాహ్నం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.




# కంభం నూతన ఎస్ఐగా నరసింహారావు




**(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 21)**

కంభం మండల నూతన ఎస్ఐగా నరసింహారావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా ఆయన బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ నుంచి కంభం పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. కంభం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ పులి రాజేష్ ఒంగోలు వీఆర్‌కు బదిలీ అయ్యారు. నూతన ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ కంభం మండల ప్రజలందరూ శాంతిభద్రతల విషయంలో అందరూ సహకరించాలని కోరారు.

# ఏపీ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించిన బత్తుల పద్మావతి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తిన పద్మావతి ఈ రోజు చీమకుర్తి మండలం ఏపీ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల గాంధీ నగర్, స్కూల్ పరిశీలించారు. స్కూలు నిర్వహణలో పలు లోపాలను గుర్తించి మంచినీటి సదుపాయంలో ఉన్న ఇబ్బందులను, మిగులు ఆహారాన్ని వృథాగా డ్రైనేజీలో పారవేయడాన్ని, చాలామంది బాలికలు 9 మరియు 10 తరగతులకు సంబంధించిన రక్తహీనతను కలిగి ఉండడాన్ని గుర్తించారు. వారికి పౌష్టికాహారం ఏమి ఇస్తున్నారు అడిగి తెలుసుకొని డిఎం అండ్ హెచ్ ఓ వారికి త్వరితగతిన మెడికల్ క్యాంప్ నిర్వహించి తగు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చీమకుర్తి నందు ఎండిఎం లో పలు లోపాలను గుర్తించారు. 343 బాల, బాలికల కోసం కేటాయించిన మెనూ పాటించకుండా 200 బాల,బాలికలకు మాత్రమే వంట చేయడం జరిగింది. విద్యా కమిటీ, ఆరోగ్య కమిటీలను ఏర్పాటు చేసి వారి పేర్లను నోటీస్ బోర్డ్‌లో పెట్టవలసిందిగా ఆదేశించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచవలసిందిగా ఆదేశించారు. గుడ్లు కూడా పిల్లలకు సరిగా ఇవ్వడం లేదు అని గుర్తించి అందరికీ ఇవ్వాల్సినదిగా ఆదేశించారు. కమిషన్ సభ్యులు తీవ్ర స్థాయిలో, పిల్లలకు మధ్యాహ్నం భోజనంకు సంబంధించి రాజీ పడే ప్రసక్తి లేదు అని కచ్చితంగా మెనూ ప్రకారం అందజేయాలని ఆదేశించారు. సంబంధిత స్కూల్ హెచ్ ఎం కూడా పొంతన లేని సమాధానాలు చెప్పడం తదుపరి విజిట్ సమయంలో ఎటువంటి లోపల ఉన్న యడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కె.రాఘవేంద్ర, ఎంపీడీవో , డివీసీ నరసింహారావు, ఎంఈఓ, పాల్గొన్నారు. గాంధీనగర్, నెహ్రూ నగర్ మరియు అంబేద్కర్ నగర్ అంగన్వాడి సెంటర్లను పరిశీలించి పలు లోపాలను గుర్తించడం జరిగింది. సెంటర్లలో పిల్లలు లేకుండా అటెండెన్స్ వేస్తున్నట్టుగా గుర్తించారు. రిజిస్టర్లలో ఉన్న లోపాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూపర్‌వైజర్‌ను ఆదేశించారు. సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహం, చీమకుర్తిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హాస్టల్లో పాములు వస్తున్నాయని పిల్లలు తెలియజేయగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్‌లోని గదులు శుభ్రంగా లేవని, అధికారులు ఎవరు అందుబాటులో లేరు అని గుర్తించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. హాస్టల్లో ఒకే ఒక కొళాయి ఉండడం, ఒకే మరుగుదొడ్డు ఉండడం మిగిలిన మరుగుదొడ్లు నిండిపోయి ఉపయోగానికి లేకుండా ఉండడం మరియు అదే తాగు నీరుకు, వంటకి కూడా అదే ఉపయోగించడం గమనించి తగిన చర్య నిమిత్తం ఎంఆర్‌ఓకి ఫోన్ ద్వారా విషయం తెలియజేసి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. సోషల్ వెల్ఫేర్ డిడి నాయక్ వారికి ఫోన్ ద్వారా త్వరితగతిన హాస్టల్‌ని మరొక సురక్షితమైన ప్రాంతానికి మార్చవలసినదిగా ఆదేశించారు. సచివాలయ శానిటరీ అసిస్టెంట్, కరుణ శానిటరీ ఇన్స్పెక్టర్ , శివరామిరెడ్డి ఆర్ఐ, విఆర్ఓ పాల్గొన్నారు. కమిషన్ సభ్యురాలు వారికి చైల్డ్ రైట్స్ గురించి అవగాహన కల్పించారు. మండలంలోని మండల అధికారుల గురించి బాలల యొక్క సమస్యల గురించి ఎవరెవరికి ఫిర్యాదు చేయాలో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. అందులో భాగంగా బాలల రక్షణకు సంబంధించి బాలల సంక్షేమ కమిటీ ప్రకాశం జిల్లా పనిచేస్తుందని, బాల సంరక్షణ విభాగం 0 నుంచి 18 సంవత్సరాలలోపు బాలల రక్షణ నిమిత్తం పనిచేస్తుందని తెలియపరిచారు. బాలలకు సంబంధించి ప్రతి ఒక్కరు హక్కును మీరు వినియోగించుకోవాలని, మీకు వచ్చిన సమస్యలు కంప్లైంట్ బాక్స్ నందు తెలియపరచాలన్నారు. ఈ మండలంలోని జిల్లా అధికారుల యొక్క పేర్లు ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా తెలుసుకుని ఉండాలని మీ సమస్యను పరిష్కరించుటకు 1098 కాల్ చేయాలని బి పద్మావతి సూచించారు. అనంతరం రాజ్యలక్ష్మి , మునిసిపల్ చైర్ పర్సన్, ఎమ్మార్వోని, ఎంపీడీవోని అత్యవసరంగా పిలిపించి హాస్టల్ యొక్క పరిసర ప్రాంతాలను వారితో చర్చించి అత్యవసరంగా మంచినీటి సరఫరా, సానిటేషన్, డ్రైనేజ్ సిస్టంలో త్వరితగతిన శుభ్రం చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ కమిటీ సభ్యులు నీలిమ వంశీలత, జిల్లా బాలల సంరక్షణ విభాగానికి చెందిన బి.రత్న ప్రసాద్, లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్, వీరాంజనేయులు, సోషల్ వర్కర్, సీఐ సుబ్బారావు, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, స్కూల్ సిబ్బంది, మహిళా పోలీస్ కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# దువ్వూరు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 21)

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 1వ డివిజన్ నాల్గో మైలు సెంటర్ అశోక్ నగర్ చెందిన సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఇటీవల కాలం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి దువ్వూరు మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి కుమారుడు దువ్వూరు సుజిత్ కుమార్ రెడ్డి పరామర్శించి ఆయన మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని, అన్నివిధాలా అండగా ఉంటానని సుజిత్ కుమార్ రెడ్డికి ఆదాల ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 1వ డివిజన్ కార్పొరేటర్ జానా నాగరాజ్ గౌడ్, స్థానిక వైసీపీ నాయకులు యనమల హరి యాదవ్, వైఎస్ఆర్సిపి నాయకులు స్వర్ణ వెంకయ్య, పి కోటేశ్వరరెడ్డి, మల్లు సుధాకర్ రెడ్డి, పాలకుర్తి రవికుమార్, ఎన్ శ్రీధర్, యండి ఇక్బాల్ , సిహెచ్ సూరిబాబు, శశి, మార్కెట్ శ్రీను తదితరులు ఉన్నారు.

# అధైర్య పడకండి అండగా ఉంటాను

## కార్పొరేటర్లకు రూరల్ ఇన్చార్జ్ ఆదాల మనోధైర్యం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 21)

ఏ చిన్న ఇబ్బంది వచ్చినా అందరం ఒకటిగా ముందుకు సాగుతామని, ఎవరో కూడా ఏ సందర్భంలోనూ భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ నాయకులతో పాటు జిల్లా, రాష్ట్ర పార్టీ నాయకత్వం కూడా అన్ని విధాల అండగా ఉంటుందని ఇరువురి కార్పరేటర్లకు, ఆయా డివిజన్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు రూరల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ మేరకు ఆయన బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి నెల్లూరు రూరల్ నియోజకవర్గం 1, 2వ డివిజన్లోని నారాయణరెడ్డిపేట, గుడిపల్లిపాడు ప్రాంతాల్లో కార్పొరేటర్స్ నివాసాలకు చేరుకొని వారి యోగక్షేమాలను తెలుసుకొని మనోధైర్యాన్ని నింపారు. రూరల్ నియోజకవర్గం ముఖ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తమ ప్రాంతాల్లో పర్యటించి యోగక్షేమాలు తెలుసుకొని మనోధైర్యాన్ని నింపిన రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఒకటి, రెండు డివిజన్ల కార్పొరేటర్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హరి యాదవ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, పాశం శ్రీనివాస్, బోయిల్ల ఆది రెడ్డి, అయిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, సిహెచ్ సూరిబాబు, అక్కి చంద్రారెడ్డి, పాశం తిరుపతి, గునపాటి పవన్ సాయి రెడ్డి తదితరులతోపాటు స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కంభంలో భారత్ బంద్ విజయవంతం



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 21)

మండలంలోని ప్రైవేటు విద్యాసంస్థలు గవర్నమెంట్ ఆఫీసులు భారత్ బంద్‌కు స్వచ్ఛందంగా ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కలవకూరి అబ్రహం అన్నారు. ఈ నెల ఒకటో తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సి, ఎస్టీ వర్గీకరణ ఆర్టికల్ 341 ప్రకారం రాజ్యాంగ సవరణ చేయకుండా ఎస్సీ, ఎస్టీలను విభజించడం సరైన పద్ధతి కాదని ప్రధానకార్యదర్శి కలవకూరి అబ్రహం అన్నారు.

# నగర సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్ట్ 21)

ఒంగోలు నగర సమగ్ర అభివృద్ధికై చర్యలు చేపట్టాలని, ప్రధాన సమస్యగా ఉన్న మంచినీటి పంపిణీలో లోపాలను సరిదిద్దాలని, పారిశుధ్యం సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యుడు దామా శ్రీనివాసరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశంలో సీపీఎం నగర కార్యదర్శి జి రమేష్, సిపిఐ నగర సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాష్ రావులు మాట్లాడుతూ నగరంలో మంచినీరు ఎస్ ఎస్ ట్యాంకుల్లో ఉన్న పంపిణీలో లోపం వలన ప్రతిరోజు ఏదో ఒక చోట సమస్య తలెత్తుతుంది. తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు . దోమల నివారణలో నగరపాలక సంస్థ అధికారులు వైఫల్యాన్ని ఎండగట్టారు. పోతురాజు కాలువ ఆధునీకరణ పనులను వెంటనే చేయాలని, దానిలో జరిగిన అవినీతి అవకతవకలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రిమ్స్‌లో మౌలిక సదుపాయాలు మంచినీరు కొరతను తీర్చడం చేయాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు .నగరంలో బైపాస్ పడ మర, బాలాజీ నగర్, రాజీవ్ గృహకల్ప దగ్గర స్మశానాలను ఏర్పాటు చేయాలి. శివారు కాలనీలలో మౌలిక వసతులు రోడ్లు సైడు కాలువలు నిర్మించాలి నగరంలో కుక్కల బెడదను నివారించాలని ఆవులు రోడ్లమీద ఉండకుండా చేయాలని కోరారు. పార్కుల అభివృద్ధి చేయాలని నగరంలో జంక్షన్ అభివృద్ధి చేయాలని కోరారు. అగ్రహారం రేటు వద్ద రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు నగరంలో మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ పనులను త్వరగా చేసి అందుబాటులోకి తేవాలని కోరారు. 2వ ఆర్టిసి డిపో ఏర్పాటు చేయాలని, ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు. నగర సమగ్రాభివృద్ధి కోసం నిధులు తేవాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేసి సాధించాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది .నగర సమగ్రాభివృద్ధి అంశాలను స్థానిక ఎమ్మెల్యే , కలెక్టర్, కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వాలని తీర్మానం చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పెన్షనర్ సంఘం గౌరవ అధ్యక్షుడు ఏవీ పుల్లారావు, రాజీవ్ గృహకల్ప అభివృద్ధి కమిటీ నాయకులు పెండ్యాల హనుమంతరావు, ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, టి భక్త సింగ్ రాజు, పౌర సమాజం కన్వీనర్ జి.నరసింహా రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు,నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు/ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు దేవతా శ్రీరాములు, హేతువాదసంఘం రాష్ట్ర అధ్యక్షులు నార్నె వెంకటసుబ్బయ్య, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ నాయకులు బత్తుల ముసలా రెడ్డి, డి అంజిరెడ్డి, జి ఉదయ భాస్కర్, బి కోటేశ్వరరావు, ఐద్వా నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి, సిపిఎం నగర నాయకులు యస్‌డి హుస్సేన్, బివి రావు, కే బాలచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వృద్ధుల దినోత్సవం

## సీనియర్ సిటిజన్, రిటైర్డ్ తెలుగు మాస్టారు మాచభక్తుని గోవిందయ్యకు పలువురి సన్మానం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్ట్ 21)

పొదిలి జూనియర్ కాలేజ్ క్రీడా ప్రాంగణంలో వాకర్స్ అసోసియేషన్ నవ్వులు పువ్వుల సంఘం ఆధ్వర్యంలో గ్రూపులో సీనియర్ సిటిజన్ రిటైర్డ్ తెలుగు మాస్టారు మాచభక్తుని గోవిందయ్యను శాలువా దండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పొదిలి పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షేక్ మదార్ వలి వృద్ధుల దినోత్సవం ప్రాముఖ్యతను గురించి వివరించారు. సమాజంలో వృద్ధులుగా ఉన్నవారు ఎన్నో అనుభవాలను చవిచూశారన్నారు. అటువంటి వారిని వృద్ధాప్యంలో చులకనగా చూడటం మాట్లాడటం సబబు కాదని అన్నారు. వృద్ధులకు ప్రభుత్వం ఆరోగ్య విషయంలో, ప్రయాణ సమయంలో కొన్ని రాయితీలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవి, రచయిత పావులూరి మల్లికార్జున రావు, పాస్టర్ అశోక్, వృద్ధుల సాధక బాధకాలు వారి పట్ల వ్యవహరించవలసిన తీరు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ సూపర్వైజర్ షేక్ భాషా, మొహిద్దిన్, రిటైర్డ్ సీనియర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు మూసా జానీ, రిటైర్డ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ ముల్లా జిలాని, ఖాదర్ భాష, వెంకట్ నారాయణ, ముల్లా షకూర్, కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలను పరిశీలించిన తహసీల్దార్

## దత్తక్షేత్రం కాలనీలో ఆక్రమణలు
## వేటపాలెం స్ట్రైట్ కట్ ఆక్రమణ
## స్మశాన భూమి పరిశీలన



(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, ఆగస్టు 21)

మండలంలోని చల్లారెడ్డి పాలెం పంచాయితీ దత్తక్షేత్రం కాలనీలో ఖాళీ స్థలంలో భూకబ్జాలు, వేటపాలెం స్ట్రైట్ కట్ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, అక్రమ మట్టి తవ్వకాలపై విచారణ చేసి ఆక్రమణలను అక్రమ నిర్మాణాలను తొలగించి కల్లూరి నాగరాజుపై అతనికి సహకరించిన స్థానిక వీఆర్వో మీద క్రిమినల్, చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన కోరుకొండ ధనుంజయ్ , స్థానిక కాలనీ వాసులు. ఫిర్యాదులపై బుధవారం సాయంత్రం వేటపాలెం తహశీల్దార్ శివపార్వతి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. తొలుత దత్తక్షేత్రం కాలనీలో ప్లాట్ నెంబర్ 210 ప్లాట్ నెంబర్ 89 ప్లాట్ నెంబర్ 11 ప్రక్కన ఆక్రమణలను పరిశీలించి తక్షణమే ప్రభుత్వ స్థలమని బోర్డులు ఏర్పాటు చేయాలని తహశీసిల్దార్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. గతంలో రుడ్ సెట్ సంస్థకి కేటాయించిన స్థలంలో చీరాల జర్నలిస్టులు కు కేటాయించిన పొజిషన్‌పై విచారణ చేపడతామని ఫిర్యాదుదారులకు తెలిపారు. ప్లాట్ నెంబర్ 35కు పడమర దిక్కున రోడ్డు మార్జిన్ మూడున్నర సెంట్లు ఖాళీ స్థలంలో రెండు ఫ్లోర్లు పిల్లర్స్ స్లాబ్ నిర్మాణంను పరిశీలించారు. ప్లాట్ నెంబర్ 210 లబ్ధిదారు తన ప్లాటు పక్క ఉన్న లే అవుట్ లో లేని ఖాళీ ప్లాటు ను మరియు రోడ్డు మార్జిన్ తోపాటు ఖాళీ స్థలాన్ని కలిపి నాలుగున్నర సెంట్లు ఆక్రమణకు గురైందని స్థానికులు తహశీసిల్దార్ కి ఫిర్యాదు చేశారు. రెవెన్యూ రికార్డుల పరిశీలించిన తదుపరి తగు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ స్థానికులకు తెలిపారు. అనంతరం కల్లూరి నాగరాజు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వేటపాలెం స్ట్రైట్ కట్ పరిశీలించారు. సుమారు 60 సెంట్లు సోన పోరంబోకు భూమి ఆక్రమణలకు గురైనట్టు గుర్తించారు. తక్షణమే ఫెన్సింగ్ తొలగించి ఆక్రమణదారుపై చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. చేనేతపురి కాలనీలో ప్లాట్ నెంబర్ 904కు ఇరువైపులా ఉన్న ఐదు ప్లాట్లు స్థానిక వీఆర్వో సహకారంతో చెదులు నారాయణ అనే వ్యక్తి ఆధ్వర్యంలో ఉన్న ప్లాట్లను తహశీసిల్దార్ పరిశీలించారు. రెవెన్యూ రికార్డులు పరిశీలించి తగు చర్యలు చేపడతామని ఆమె తెలిపారు.



### స్మశాన భూమికి పరిశీలన

దత్తక్షేత్రం, చేనేతపురి, జగనన్న కాలనీలలో సుమారు 2500 కుటుంబాల వినియోగం కొరకు స్మశాన భూమిని కేటాయించమని జిల్లా కలెక్టర్ స్థానికులు అర్జీలు పెట్టుకున్న నేపథ్యంలో వేటపాలెం తహశీల్దార్ రెవెన్యూ సిబ్బందితో స్థల పరిశీలన చేశారు.

తహశీల్దార్ వెంట ఇన్చార్జ్ రెవెన్యూ అధికారి కోటేశ్వరరావు, గ్రామ సర్వేయర్ తేజ, ఫిర్యాదుదారు కోరుకొండ ధనుంజయ్, రామచంద్రరావు స్థానిక చేనేత కార్మికులు ఉన్నారు.

# భారత్ బంద్ నేపథ్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్ట్ 21)

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుకు నిరసనగా బుధవారం భారత్ బంద్‌కు పిలుపునివ్వగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు

## ఎస్పీ ఏఆర్ దామోదర్



ఎక్కడ ఏ విధమైన అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా



పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేశారు. పోలీస్ బందోబస్తు విధులను నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రజల సాధారణ జన జీవనం, రాకపోకలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా వ్యాప్తంగా తెల్లవారుజాము నుంచి పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన రహదారులపై, ముఖ్య కూడళ్లలో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్‌లలో, ముఖ్య ప్రభుత్వ కార్యాలయాల వద్ద పికెట్లు, పెట్రోలింగ్ చేస్తూ, ప్రజలు రోజువారీ నిమగ్నమయ్యే పనులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నారు.

# కొత్తపేట కొండయ్య బొంకు వద్ద పేదలకు అన్నదానం







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా నగరంలోని కొత్తపేట కొండయ్య బొంకు వద్ద ఏర్పాటుచేసిన డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సాంస్కృతి విభాగం ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ జడబాల నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పేదలకు ఆకలి తీర్చాలని ఉద్దేశంతో గత 35 రోజులుగా డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రాన్ని ఏర్పాటు చేసి, భోజన ప్రజలకు కల్పించడం జరిగిందని వారు తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా ఆ రోజు కార్యక్రమంలో భాగంగా పేదలకు వారి అభిమానం సంఘం అధ్యక్షులు అడుసుపల్లి వెంకటరావు ఆధ్వర్యంలో జరిగిందని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. చిరంజీవి రక్తదానం, ఐదానం, ఆక్సిజన్ దానాలు చేసి పేదల హృదయాల్లో ఉన్నారని అలాంటి వారి వారోత్సవాలు జరుపుకుంటూ ఒకరోజు డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రంలో మాకు అవకాశం రావడం ఆనందంగా ఉందని అడుసుమల్లి వెంకటరావు అన్నారు. చిరంజీవి జన్మదిన కార్యక్రమాలు ప్రతిరోజూ వంద రోజులు పాటు జరుగుతున్నాయని గురువారం మేఘ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమాన సంఘం నాయకులు నవీన్, వడ్డీ రాజేష్, మెట్ట సుబ్బయ్య, మట్టిపల్లి కుమార్, మాజీ కౌన్సిలర్ పసుపులేటి శ్రీనివాసులు, మీడియా ఇంచార్జ్ ఈదుపల్లి నాగరాజు, పార్మ కోటయ్య, కోటు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు .

# ఎస్పీని కలిసిన కంభం ఎస్ఐ నరసింహారావు

(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 21)

సాధారణ బదిలీలలో భాగంగా కంభం ఎస్ఐగా బి నరసింహారావు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కంభం పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ చేసిన తదుపరి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.




# పలు మృతుల కుటుంబాలకు మంత్రి గొట్టిపాటి పరామర్శ









(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 21)

అద్దంకి మండలంలోని చక్రాయపాలెం గ్రామానికి చెందిన పిడతల నాగార్జున (32) రోడ్డుప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నాగార్జున మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. చక్రాయపాలెం గ్రామంలోనె [illegible] శ్రీనివాసరావు(49) ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి శ్రీనివాసరావు చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా యడ్లపల్లి వెంకటరత్నం (52) ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే బొల్లా బసవమ్మ (53) ఇటీవల మృతి చెందగా బసవమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అద్దంకి పట్టణ పరిధిలోని 14వ వార్డుకు చెందిన నాగూర్ భాషా రోడ్డు ప్రమాదంలో నిన్న మరణించగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భవానీ సెంటర్ కొత్తగొర్ల పున్నారావు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండటంతో వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేసారు. చెరువుకొమ్ముపాలెం గ్రామంలో మల్లాది సుబ్బరామయ్య కుమార్తె ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

# ఎస్ఐని కలిసిన టిడిపి నాయకులు



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 21)

కంభం ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి నరసింహారావును స్థానిక టిడిపి నాయకులు బుధవారం కలిసి సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేతం శ్రీనివాసులు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, తోట శ్రీనివాసులు, ఆరేపల్లి మల్లికార్జున, తోట శ్రీనివాసులు, ఓబులరెడ్డి మాధవ్, టీడీపీ కోటయ్య, మైలగాని రాజు, తాటికొండ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ యాదవ్, మురళి, షేక్ రజాక్ బాషా, శ్రీ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు గిద్దలూరుకు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 21)

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి గురువారం మధ్యాహ్నం 3 గంటలకు గిద్దలూరుకు వస్తున్నట్లు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు. గిద్దలూరు పట్టణంలో రాచర్ల గేట్ సెంటర్ లో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి లు ఇరువురు రైల్వే గతిశక్తి అధికారులు, మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు.

## పుట్టినరోజున మొక్కలు నాటడం అభినందనీయం

చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 21)

ప్రతి వ్యక్తి తన పుట్టిన రోజున ఖచ్చితంగా కొన్ని మొక్కలు నాటడం అలవాటుగా పెట్టుకోవాలని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి పట్టణానికి చెందిన షేక్ అబ్దుల్ సమద్ కుమారుడు షేక్ ఆదిల్ పుట్టిన రోజు సందర్భంగా కనిగిరి మోడల్ స్కూల్లో ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు,స్నేహితులతో కలసి "కేకు వద్దు మొక్క ముద్దు" అనే నినాదంతో అయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పుట్టినరోజు మొక్కలు నాటడం అభినందనీయమని చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కొరకు తల్లిదండ్రులు వారి బిడ్డలు పుట్టినరోజు కేకు బదులుగా ఒక మొక్క నాటితే భవిష్యత్తు తరాల వారికి ఉపయోగపడుతూ పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందన్నారు. పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పచ్చదనం పరిశుభ్రత కొరకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా మున్సిపాలిటీ అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమణయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ప్రతి పుట్టిన రోజు న కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. నాటిన మొక్కలు ఒక తీపి గుర్తుగా ఉండడమే కాకుండా మొక్కలు తిరిగి మనకు మంచిగాలిని, పళ్లను, పరిసరాలకు అందాన్ని ఇస్తాయని తెలిపారు. మా పాఠశాల విద్యార్థులు షేక్ ఆదిల్, మత్తయ్య లు పుట్టినరోజు మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. షేక్ ఆదిల్, మత్తయ్య కు పలువురు పుర ప్రముఖులు మొక్కలు నాటినందుకు అభినందనలు తెలిపి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ పందిటి మోహన్,షేక్ అబ్దుల్ సమద్, మదర్ సేవా సమితి అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, ఎస్.ఈ.ఐ.ఎఫ్ సెల్ఫ్ డిఫెన్స్ కోఆర్డినేటర్ రాజేష్, కనిగిరి నియోజకవర్గం మానవ హక్కుల పరిరక్షణ అధ్యక్షుడు బాజి,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల ఆస్తులు, భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ఆనంద్





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 21)

దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల ఆస్తులు, భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరు వారి ఛాంబర్‌లో జిల్లా స్థాయి దేవాదాయశాఖ భూముల పరిరక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఆలయాల పరిధిలో అన్యాక్రాంతమైన ఆస్తుల పరిరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆత్మకూరులోని కొలగాని రామయ్య చౌల్ట్రీ భూముల ఆక్రమణ, దుకాణాల తొలగింపుపై దృష్టి సారించాలన్నారు. తొలుత దుకాణాలను తొలగించాలని సూచించారు. పేదలు ఆక్రమించి వుంటే వారికి ప్రత్యామ్నయంగా ప్రభుత్వ స్థలాలను మంజూరు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ఆలయాల పరిధిలో ఆస్తుల పరిరక్షణకు కమిటీ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, ఎఎస్పీ సౌజన్య, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ జె.శ్రీనివాసరావు, డిపివో సుస్మిత, ఆత్మకూరు ఆర్డీవో మధులత, కావలి ఆర్డీవో శీనానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 19వ డివిజన్ వైసీపీ నాయకులను పరామర్శించిన ఆదాల







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 21)

ఇటీవల నెల్లూరు కార్పొరేషన్ అధికారులు 19వ డివిజన్ కు చెందిన వైసీపీ నాయకులు వారాల లక్ష్మీనారాయణకు చెందిన వాటర్ ప్లాంట్‌ను సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి 19 డివిజన్ ముత్యాలపాలెంలోని వారాల లక్ష్మీనారాయణ నివాసం చేరుకుని వాటర్ ప్లాంట్ సీజ్ చేసిన విధానంపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 19 డివిజన్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల లక్ష్మీనారాయణ వాటర్ ప్లాంట్ నడిపేందుకు అన్ని అనుమతులు ఉన్నా అక్రమంగా కార్పొరేషన్ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే సీజ్ చేయడం జరిగిందని ప్లాంట్ వద్దకు చేరుకున్న రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, విజయడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ నేపథ్యంలో వైసీపీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి, 19 డివిజన్ వైసీపీ నాయకులు వారాల లక్ష్మీనారాయణకు ధైర్యం చెప్పి, త్వరలోనే పార్టీ ముఖ్య నాయకులతో నగర కమిషనర్‌ను కలిసి జరిగిన అన్యాయంను తెలియజేసి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని భరోసా ఇచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉన్నారని ఎక్కడ ఏ చిన్ని ఇబ్బంది జరిగిన అందరం కలిసి ముందుకు వచ్చి న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని రూరల్ వైసీపీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు స్వర్ణ వెంకయ్య, లేబురు పరమేశ్వర్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, పాశం శ్రీనివాస్, చెన్నారెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, ఐరెడ్డి సుబ్బారెడ్డి, బోయిల్ల ఆదిరెడ్డి, ఉడత మురళి యాదవ్, సిహెచ్ సూరిబాబు, వారాల షణ్ముగం, పాశం తిరుపతి, కామేశ్వరమ్మ, అక్కి చంద్రారెడ్డి, కొండేటి నరసింహారావు, షేక్ సలీం, శశి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలి

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బిల్లా చెన్నయ్య









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని ఈ నెల 1వ తేదీన సుప్రీంకోర్టు తాజాగా తీర్పునివ్వడం జరిగిందని, ఆ తీర్పుని మాల సంఘాలు, మాల కులస్తులు పూర్తిగా వ్యతిరేస్తున్నామని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బిల్లా చెన్నయ్య అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా మాల సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్‌కి పిలుపునిచ్చాయని, అందులో భాగంగా కలెక్టర్ కార్యాలయం నుంచి ఆర్టీసీ డిపో వరకు షాపులు మూగించుకుంటూ ఆందోళనకారులు డిపో వద్దకు వచ్చి బస్‌లను ఆపి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిల్లా చెన్నయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో టీడీపీ మాల జాతిని అణగదొక్కాలని ఉద్దేశంతో సోదరులైన మంద కృష్ణ మాదిగను అడ్డం పెట్టుకుని సుప్రీంకోర్టు ద్వారా తీర్పును తీసుకు రావడం జరిగిందని ఈ తీర్పును పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. భారత రాజ్యాంగం రచించిన అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగానికి విరుద్ధంగా ఉందన్నారు. మాలలు ఆర్థికంగా ఎదిగితే తప్పేంటని అందువల్ల రిజర్వేషన్లు ఉండకూడదా అని ప్రశ్నించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నేడు జరుగుతున్న భారత్ బంద్‌కు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎలాంటి సంఘటన జరగకుండా ఉండేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బత్తుల వెంకట్రావు, సెక్రటరీ బత్తుల సుబ్బయ్య, సిహెచ్ గురవయ్య, బడుగు శశికుమార్, బి.వెంకట్రావు, సిహెచ్ వందనం, అంజయ్య, బీరకాయల మహేంద్ర, , మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ యూనివర్శిటీ కిక్ బాక్సింగ్ పోటీలలో సింగరాయకొండ క్రీడా కారిణికి సిల్వర్ మెడల్

జెఎన్‌టియు కాకినాడ అభినందన




(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 21)

తీర ప్రాంత గ్రామీణ స్వచ్ఛంద క్రీడాకారిణి ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ కిక్ బాక్సింగ్ పోటీలలో రాణించి సిల్వర్ మెడల్ సాధించడం అభినందనీయం. ప్రకాశం జిల్లా సింగరాయకొండ కి చెందిన తన్నీరు భార్గవి చిన్న తనం నుంచి క్రీడలలో కనిపించే ఆసక్తిని గుర్తించిన తల్లి దండ్రులు ఆమెకి తమకు ఉన్న స్థాయిలోనే ఇచ్చిన ప్రోత్సాహం జాతీయ స్థాయి క్రీడల పోటీలలో తమ ప్రతిభను చాటే అవకాశం కల్పించింది. గతంలో రాష్ట్ర జాతీయ స్థాయిలో జరిగిన కిక్ బాక్సింగ్ పోటీలలో పాల్గొన్న భార్గవికి ఈ సారి ఇంటర్ యూనివర్శిటీ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభించింది.

వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోకుండా తన ప్రతిభను చాటడంలో పడిన కష్టానికి ఫలితం దక్కింది. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ స్థాయిలో జరిగిన కిక్ బాక్సింగ్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన భార్గవి ని జె ఎన్ టి యు కాకినాడ వారు యూనివర్శిటీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సభ ఏర్పాటు చేసి భార్గవిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కిక్ బాక్సర్ తన్నీరు భార్గవి, ఆమె తండ్రి రామ మూర్తి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. సింగరాయకొండ క్రీడాకారిణి కావడంతో సింగరాయకొండ పౌర సమాజం ఆమెని అభినందిస్తూ ఆశీస్సులు తెలిపారు.

# సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అప్రజాస్వామికం

### రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు బిల్లా వసంతరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు రాష్ట్రాలకు పరిమితం చేస్తూ ఇచ్చిన తీర్పు అప్రజాస్వామికమని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు బిల్లా వసంతరావు అన్నారు. భారత్ బంద్ సందర్భంగా ఒంగోలు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద బస్సులు నిలిపివేయాలని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో కొన్ని సంవత్సరాలుగా వాదనలు జరిగాయని అన్నారు. ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాదులు మాలను



అణగదొక్కాలని ఉద్దేశంతో సుప్రీంకోర్టు ద్వారా రాష్ట్రాలకు రిజర్వేషన్ల పరిమితం చేస్తూ తీర్పునిస్తూ జీవో జారీ చేశారని ఇది అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా మాలలు అంబేద్కర్ వాదులు నిరసనలు చేపట్టారని అందులో భాగంగానే ఆర్టీసీ బస్టాండ్ వద్ద వాహనాలు రాకపోకల నిలిపియాలని డిమాండ్ చేస్తూన్న ఆందోళన కారులను పోలీసులు పక్కకు లాగడం సారేనది కాదని వారు అన్నారు. గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా బంద్ జరుగుతుందని ముందుగానే తెలియజేశామని అయినా బందు విఫలం చేయాలని ఉద్దేశంతో ఆర్టీసీ యాజమాన్యం పోలీసులు అడ్డం పెట్టుకుని వాహనాలను బయటకు తీసింది అని తెలిపారు. ఇప్పటికైనా బందుకు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఉద్యోగులు విద్యార్థులు సహకరించాలని వారు కోరారు. ప్రజలకు రాకపోకలకు అంతరాయం కలగకుండా ఉండేందుకు తెల్లవారుజాము నుండి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ప్రజాభిప్రాయ ప్రాధాన్యత పనులు ఎంపిక చేయండి

## ఎంపీడీవో లలితకు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 21)

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024 , 2025 ఉపాధి పనులు ఎంపికలు స్థానిక ప్రజల అభిప్రాయాన్ని ప్రాధాన్యతగా తీసుకొని పనుల ఎంపిక చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో లలితకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ నుండి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించారని, ఈ సభల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా గ్రామా లలో ముందస్తుగా దండోరా ప్రచార కార్యక్రమం నిర్వహించాలని ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని ఉపాధి కూలీలు ఈ సభల్లో పాల్గొని వారి యొక్క అభిప్రాయాలు ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని పనులు ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో ఇంటర్నల్ రోడ్స్ గ్రామ లింకు రోడ్లు చెరువులు పంట కాలువలు చెరువు కట్టలు ఉమ్మడి స్మశానాలు జంగిల్ తో నిండి ఉన్నాయని, వీటిని ఉపాధి నిధుల జంగిల్ క్లియరెన్స్ కు ఉపయోగించాలని చెరువుల అభివృద్ధి పంట కాలాల అభివృద్ధి స్మశానాల అభివృద్ధి ప్రజల నివాస ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా వీరు కోరారు. పేదల వ్యవసాయ భూములు ఉపాధి నిధులు ఉపయోగించి అభివృద్ధి చేయించాలని, తేలికపాటి పనులు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా ఎంపిక చేయాలని, కనీస కూలీ 600కు తగ్గకుండా ప్రతి ఉపాధి కూలికి 200 రోజులు పని కల్పించే విధంగా పనులు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు . సచివాలయ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా ప్రజలకు గ్రామసభ సమాచారాన్ని రెండు రోజులు ముందు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం , ఉపాధి కూలీలు జి.రాములు, రమేష్, రోశయ్య, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాల డంపింగ్ వాహనానికి జరిమానా






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 21)

నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేస్తున్న అనధికార వాహనాలను గుర్తించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక 30వ డివిజన్ రెవెన్యూ కాలనీని నగర పాలక సంస్థ కమిషనర్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్యతో కలిసి బుధవారం పరిశీలించారు. బహిరంగ ప్రదేశంలో వ్యర్థాలను వేస్తున్న వాహనాలను గుర్తించి జరిమానాలు విధించమని ఆదేశించారు. శానిటేషన్ అధికారులు బుధవారం సాయంత్రం స్థానిక ప్రదేశంలో వ్యర్థాలు వేస్తున్న ఒక వాహనాన్ని గుర్తించి 5 వేల రూపాయల జరిమానా విధించారు. మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు వాహన నిర్వాహకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ కార్యదర్శులు, విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీస్సులు అందించిన ఆదాల



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 21)

నెల్లూరు రూరల్ కనపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్ హాల్లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డిల కుమారుడు, కుమార్తె రిసెప్షన్ వేడుకలకు నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారు హాజరయ్యారు. సందర్భంగా నూతన వధూవరులకు ఆయన శుభ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, వైస్సార్సీపీ నాయకులు పాశం శ్రీనివాస్, స్వర్ణ వెంకయ్య, మల్లు సుధాకర్ రెడ్డి, యేసు నాయుడు, సిహెచ్ హరిబాబు యాదవ్, సిహెచ్ సూరిబాబు, మొయినుద్దీన్, కొండేటి నరసింహరావు, గుంటక వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్ మౌమిత అత్యాచార ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలి





(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 21)

కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ మౌమిత పై అత్యాచారం, హత్య ఘటన అమానవీయమని ఆర్డిటి ఏరియా టీమ్ లీడర్ గిరిజ అన్నారు. జూనియర్ డాక్టర్ ఘటనలో బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మౌనిత అత్యాచార ఘటనకు నిరసనగా పుల్లల చెరువులోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో బాలికలు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అత్యాచార ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. అనంతరం బాలికలకు కౌమార దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. టీం లీడర్ గిరిజ, కమ్యూనిటీ ఆర్గనైజర్ శంకర్, హెల్త్ ఆర్గనైజర్ రత్న బాయ్ పాల్గొన్నారు.

# కడప ఘటనపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ సీరియస్

### వరుస ఘటనలపై సీఎండీలతో అత్యవసర సమీక్షా సమావేశం
### ప్రమాదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి
### సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
### రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని సూచన

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 21)



కడపలో విద్యుత్ షాక్‌తో విద్యార్థి మృతి చెంద డంపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస విద్యుత్ ప్రమాదాలపై సీఎండీలతో మంత్రి సచివాలయంలో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. కడప ఘటనపై పూర్తి సమా చారాన్ని వివరించాలని మంత్రి కోరగా... స్పం దించిన అధికారులు ఈ ఘటనకు స్థానిక కేబులు ఆపరేటర్ కారణం అని పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాల ద్వారా కేబుల్ వైర్ లాగడానికి ప్రయత్నించిన తరుణంలో విద్యుత్ తీగ కిందపడినట్లు వివరించారు. కేబుల్ ఆపరేటర్ ముందస్తు సమాచారం అందించి ఉంటే ప్రమా దం తప్పేదన్నారు. అయితే తీగ తెగిపడిన సమయంలోనే దురదృష్టవశాత్తు పిల్లలు అదే దారి వెంబడి రావడంతో ఈ ఘటన జరిగినట్లు చెప్పారు. దీని పై స్పందించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహి ంచాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మంత్రి కోరారు. ముఖ్యంగా తీగలు వేలాడుతున్న ప్రాంతాలను తక్షణమే గుర్తించి వాటికి మరమత్తులు చేయాలని చెప్పారు. కడప ఘటన బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి గొట్టిపాటి ఇలాంటి దురదృష్టకర ఘటన జరగడం తనను కలిచి వేసిందని అన్నారు. ప్రమాదం జరిగాక పరిహారం ఇవ్వడం కంటే, ఘటనలు జరగకుండా చూసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# మాన్యువల్ స్కావెంజర్స్‌కు సర్వే

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

ప్రస్తుతం నగరం పరిధిలో 70 సచివాలయంలో మాన్యువల్ స్కావెంజర్స్‌కు సర్వే జరుగుతుందని, నగర పాలక సంస్థ పరిధిలో ఎక్కడైనా మలవిసర్జన చేసిన తరువాత మలమును తీసివేసి మాన్యువల్ స్కావేంజర్స్‌ను గుర్తించినట్లయితే, వెంటనే ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్‌కి రాతపూర్వకంగా తెలియజేయాలని ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ జస్వంత్ కుమార్ తెలిపారు. ఏ ప్రాంతంలో నైనా ఇన్ శానిటరీ లెట్రిన్స్ గుర్తించినట్టు మీ దృష్టిలోకి వచ్చిన వెంటనే కమీషనర్ జస్వంత్ కుమార్ వారికి, రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. అనంతరం ఇన్ శానిటరీ లెట్రిన్ను సంబంధిత అధికారులతో తనిఖీ చేయించి శానిటరీ లెట్రిన్స్ గా మార్చుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరవాసులు, రిటైర్డు ఉద్యోగస్తులు, కమర్షియల్ , సంఘములు వారు నగర అభివృద్ధి , ప్రజారోగ్యం దృష్ట్యా నగర పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు. ఈ ప్రకటనను ఇచ్చిన 15 రోజుల లోపు మీ యొక్క అభ్యంతరములను, సూచనలను రాత పూర్వకముగా సమర్పిచగలరని నగర పౌరులను, నగర ప్రముఖలను కోరారు.

## పెన్నా నాగమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో దద్దాల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 21)

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో గల శంఖవరం 3వ వార్డు కౌన్సిల్లర్ పెన్నా నాగమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఆమె చిత్ర పటానికి పూల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ప్రముఖ డాక్టర్ పెరుగు మురళి కృష్ణ,కౌన్సిల్లర్లు రామణబోయిన శ్రీనివాసులు, దేవకి రాజీవ్,కో ఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, వైసీపీ నాయకులు కొడిపిల్ల ఆంజనేయులు, గోబ్బేళ్ల శ్రీను, రాజశేఖర్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు అర్బన్ తహసీల్దార్ షఫీ మాలిక్‌ను కలిసిన దళిత నేతలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 21)

నెల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నెల్లూరు అర్బన్ తహసిల్దార్ షఫీ మాలిక్‌ని బుధవారం వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు కొప్పాల రఘు మరియు సీనియర్ దళిత నేత అరుణ కృపాకర్ రావు, లీగల్ అడ్వైజర్ మురళీ. ఈ సందర్భంగా కొప్పాల రఘు మాట్లాడుతూ అర్బన్ పరిధిలో క్యాస్ట్, డేట్ అఫ్ బర్త్, ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్లు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కపాటి పాలెం 52వ డివిజన్ ఇన్చార్జి కాయల వరప్రసాదరావు, మహిళా నాయకురాలు జయప్రద తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు తహశీల్దార్‌ను కలసిన బీజేపీ నేతలు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 21)

గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు మండల తహశీల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎం.ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ భూమి, రెవెన్యూ శాఖ సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ఓబిసి మోర్చ కార్యవర్గ సభ్యులు వీర చక్రం, పట్టణ ఉపాధ్యక్షుడు ఏంవీ రమణ, సీనియర్ నాయకులు శివపురం రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్‌ను కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 21)

గిద్దలూరు ఆర్టీసీ డిపో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మానందరెడ్డి, అధికారులను కోరారు. విజయవాడలోని ఆర్టీసీ భవన్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ బ్రహ్మానంద రెడ్డి, రవి వర్మలను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అంశాలను వారితో చర్చించారు. గిద్దలూరు ఆర్టీసీ బస్టాండ్‌ను మరింత అభివృద్ధి చేయాలని, ప్రయాణికులకు మౌలిక వసతులను మెరుగు పరచాలని, నూతన బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని వారిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ డైరెక్టర్స్ గిద్దలూరు ఆర్టీసీ అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# సంజయ్ రాయ్‌ను కఠినంగా శిక్షించాలి

## - కలకత్తాలో జూనియర్ డాక్టర్ మౌమిత హత్యకు నిరసనగా పొదిలి పట్టణంలో బిట్స్ బీ ఫార్మసీ విద్యార్థులు ర్యాలీ









(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 21)

ఆగస్టు 9వ తేదీన పీజీ వైద్య విద్యార్థి డాక్టర్ మౌమితను కలకత్తా ఆర్జీ కార్ మెడికల్ కాలేజీ హాస్పటల్ నందు సివిల్ వాలంటీర్ సంజయ్ రాయ్ అత్యంత కిరాతకంగా రేప్ చేసి హత్య చేసినందుకు నిరసనగా బుధవారం పొదిలి పట్టణంలో బిట్స్ (బెల్లంకొండ కాలేజీ) బీ ఫార్మసీ విద్యార్థులు ఆధ్వర్యంలో పొదిలి పోలీస్ స్టేషన్ దగ్గర నుండి పెద్ద బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి తీవ్ర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఎండీ బెల్లంకొండ విజయలక్ష్మి, కాలేజీ అధ్యాపకురాలు మెహ్రాజ్, విద్యార్థులు కుమారి బి.శిరీష, పి.మౌనిక,సంజీవ్ నాయక్ తదితరులు ప్రసంగిస్తూ సివిల్ వాలంటర్ సంజయ్ రాయ్ ఆగస్టు 9వ తేదీన కలకత్తా ఆర్జీ కార్ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో డాక్టర్ మౌమితను అత్యంత కిరాతకంగా రేప్ చేసి హత్య చేస్తే, ఇంతవరకు నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం చాలా దుర్మార్గమని వ్యాఖ్యనించారు. ఇంతవరకు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిందితులను కాపాడుకుంటూ నోరు మెదపకుండా మొద్దు నిద్ర పోతుందని ప్రశ్నించారు. పీజీ వైద్య విద్యార్థి డాక్టర్ మౌమిత అక్కడి హాస్పటల్లో జరుగుతున్న సెక్స్ రాకెట్, ఆర్గాన్ ట్రేడ్, డ్రగ్ మాఫియా బయటపెట్టినందుకు ఆమెను అత్యంత కిరాతకంగా రేప్ చేసి, హత్య చేయించారని, దీని వెనుక పాత్ర ఉన్న వారందరిని కఠినంగా శిక్షించాలని కోరారు. మణిపూర్ సంఘటనపై గగ్గోలు పెట్టిన ప్రధాన ప్రతిపక్ష నాయకులు నేడు ఏమి చేస్తున్నారన్నారు. నిందితులను కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి తగు న్యాయం చేకూర్చి, ప్రభుత్వ ప్రైవేట్ వైద్యులకు పూర్తి రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాపుశెట్టి నాయుడు, బిఇడి కాలేజీ ప్రిన్సిపాల్ తోట శ్రీనివాసులు, అసోసియేట్ ప్రొఫసర్ ఝాన్సీ ప్రియనాయుడు, నేలటూరి దిబ్బారెడ్డి, భార్గవ నాయుడు, అబ్దుల్లా, రఫి, ముల్లంగి ప్రణీత, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి అందజేత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 21)

అనారోగ్యంతో బాధపడతున్న ఒంగోలు నగరానికి చెందిన షేక్ మస్తాన్ వలికి ముఖ్యమంత్రి సహాయనిధిని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ బుధవారం అందజేశారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అభ్యర్ధన మేరకు రూ.1,58,275లు ఎల్‌వోసీ ద్వారా బుధవారం మధ్యాహ్నం శాసనసభ్యులు నివాసంలో లబ్ధిదారునికి అందజేశారు.

## నూతన ఎస్ఐగా వి మహేష్ బాధ్యతల స్వీకరణ

(షణ్ముఖ వెలుగు,పెద్ద దోర్నాల,ఆగస్టు 21)




పెద్ద దోర్నాల మండలానికి ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా నూతన ఎస్ఐగా వెలగా మహేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. పెద్ద దోర్నాలలో పని చేస్తున్న అంకమ్మరావు సాధారణ బదిలీలలో మార్కాపురం నకు బదిలీ కాగా ఆయన స్థానంలో ఎస్సై వెళ్లగా మహేష్ రావడంతో ఎస్సై అంకమరావు ఆయనకు బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వి మహేష్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు సంఘవిద్రోహ కార్యక్రమాలు జరుగుతున్నా సమాచారమిస్తే సంబంధితబాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదేవిధంగా పట్టణములో ట్రాఫిక్కు సమస్యలకు పరిష్కారం దిశగా పనిచేస్తానని ఆయన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఎస్ఐకి పాత్రికేయులు, మండలంలోని వివిధ పార్టీల నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## కౌలు రైతులు పంట సాగు హక్కు పత్రాలు పొందాలి





(షణ్ముఖ వెలుగు, మర్రిపాడు, ఆగస్టు 21)

మర్రిపాడు మండలం పొంగూరు గ్రామంలో సాగులో ఉన్న వేరుశనగ పంటను జిల్లా వ్యవసాయ అధికారిణి పి.సత్యవాణి సందర్శించారు. రసం పీల్చు పురుగులు ఉన్నట్లు గుర్తించారు. లీటరు నీటికి 0.3 గ్రాముల అసటమాప్రైడ్ పిచికారి చేయాలని సూచించారు. అనంతరం రైతులతో గ్రామసభ ఏర్పాటు చేసి సాగు చేయకుండా ఉన్న పొలాలు, ఎలాంటి పంటలు సాగు చేయకుండా బీడు భూములుగా ఖాళీగా ఎన్ని ఎకరాలు ఉన్నాయో గ్రామ వ్యవసాయ సహాయకులు, వీఆర్వోలు సంయుక్తంగా సర్వే నిర్వహించి నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ఖాళీ పొలాలను వ్యవసాయోగ్యంకు తీసుకోవాల్సిన చర్యలపై సమాలోచన చేస్తున్నట్లు తెలిపారు. పంటలు సాగు చేయు కౌలు రైతులు పంట సాగు హక్కు పత్రాలు పొందాలని కోరారు. కౌలుదారులు పంటల బీమా, పంట నష్టం బ్యాంకు రుణాలకు అర్హత పొందవచ్చని తెలిపారు. వీరి వెంట ఏడీఏ, జిల్లా వ్యవసాయ అధికారి నెల్లూరు నర్సోజిరావు, మండల వ్యవసాయ అధికారి ఏస్. రామమోహన్,వీ ఏ ఏ పెంచలయ్య,వీ ఏ ఏ ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

## మౌమిత దేవ నాథ్ కేసులో దోషులను కఠినంగా శిక్షించాలి

### సింగరాయకొండ యువనేస్తం ఫౌండేషన్ నిరసన దీక్ష




(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 21)

కలకత్తాలో మహిళ జూనియర్ డాక్టర్‌ని పైశాచికంగా వర్క్ ప్లేస్‌లో దారుణంగా అత్యాచారం చేసి హత్యచేసి సాక్ష్యాలను తారుమారు చేసిన దోషులను శిక్షించాలని కోరుతూ సింగరాయకొండ కందుకూరు రోడ్డు బొమ్మల కూడలి వద్ద యువనేస్తం ఫౌండేషన్ నిరసన దీక్ష చేపట్టింది. బుధవారం నిర్వహించిన నిరసన దీక్ష సందర్భంగా యువనేస్తం ఫౌండేషన్ నిర్వాహకుడు బంగారు బాబు మాట్లాడుతూ సభ్య సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని దానికి నిదర్శనంగా కలకత్తాలో జూనియర్ డాక్టర్ మౌమిత దేవనాథ్ దారుణ అత్యాచారం హత్య సంఘటన ఉందన్నారు. ఒంటరి మహిళలు, చిన్నారులు వయసు, వరస ఏమీ లేకుండా మానవ మృగాలు వారి జీవితాలను ఛిద్రం చేస్తున్నారని అలాంటి వారిని అరికట్టేందుకు భారత శిక్షా సంహిత పరిధిలో కఠినంగా శిక్షించాలని ఉద్యోగాలు చేసే మహిళలు, మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తన్నీరు రామమూర్తి మాట్లాడుతూ ఒక మహిళా నేషనల్ చాంపియన్ తండ్రి గా డాక్టర్ మౌమిత దేవ్ నాద్ సంఘటనని జీర్ణించుకోలేక పోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు వంటింటిని దాటి రాష్ట్ర పతి నుండి అంతరిక్షం వరకు అన్నిరంగాలలో రాణిస్తున్నారని ఉద్యోగం చేసుకునే ప్రదేశం లో కనీసం రక్షణ లేకుండా పోవడం అత్యంత దారుణం అన్నారు. కలకత్తా జూనియర్ డాక్టర్ మౌమిత దేవ్ నాథ్ అత్యాచారం హత్య కేసును సుమోటోగా తీసుకున్న ఉన్నత న్యాయస్థానం సిబిఐకి విచారణ బాధ్యతలు అప్పగించి స్వయంగా పర్యవేక్షించడం భారత న్యాయ వ్యవస్థ పై ప్రజలలో విశ్వాసాన్ని పొందిందన్నారు.ఈ సంఘటనని రాజకీయ కోణంలో కాకుండా దారుణ నేరంగా పరిగణిస్తూ ప్రతి ఒక్కరూ మద్దతు ప్రకటించాలని ఆ డాక్టర్ కుటుంబానికి అండగా ఉండాలని పిలుపు ఇచ్చారు. నిరసన దీక్ష లో యువనేస్తాం ఫౌండేషన్ కార్యకర్తలు నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు, నాయకులు, కార్యకర్తలు మద్దతు ప్రకటించారు.

## మాదక ద్రవ్యాలు చెలామణి చేస్తే కఠిన చర్యలుల

### శాంతి భద్రతల పరిరక్షణ ట్రాఫిక్ నియంత్రణలో సహకరించాలి

### ఎస్ఐ బి మహేంద్ర




(షణ్ముఖ వెలుగు, కొండపి ఇంచార్జి, ఆగస్టు 21)

కూడలి గ్రామంలో ఎక్కడైనా మాదక ద్రవ్యాలు, గంజాయి నిల్వ, రవాణా, చెలామణి చేస్తే కఠిన చర్యలు తప్పవని సింగరాయకొండ ఎస్ఐ బి.మహేంద్ర హెచ్చరించారు. బుధవారం సింగరాయకొండ ఎస్ఐగా బ్యాధ్యతలు చేపట్టారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన సందర్భంగా గతం లో పనిచేసిన పోలీస్ అధికారుల సాధారణ, పరిపాలన సౌలభ్యం లోభగంగా చేపట్టిన బదిలీ ల లో సింగరాయకొండలో భాద్యతలు చేపట్టిన తుళ్ళూరు శ్రీ రాంని జిల్లా వీఆర్‌కి బదిలీ చేశారు. ఆ స్థానంలో మంగళగిరి నుంచి బి మహేంద్రని సింగరాయకొండ కి బదిలీ చేశారు. దాంతో శ్రీ రాం విధులను నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మహేంద్ర కి ఛార్జ్ అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేంద్రని కలిసిన సిబ్బంది తో ముచ్చటిస్తూ ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి రహిత పోలీస్ స్టేషన్ గా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కూడలి గ్రామం కావడంతో పాత కొత్త నేరస్తుల కదలికలపై నిఘా పెట్టాలని నేరాల నియంత్రణలో గ్రామ పంచాయితీల పరిధిలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలని ఎక్కడ ప్రజలకు అసౌకర్యం కలగకుండా విజిబుల్ పోలీసింగ్ తో పాటు ప్రజా పోలీస్ విధానంతో సేవలు అందించాలని ఎస్ఐ సిబ్బందికి మార్గదర్శనం చేశారు. ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కి వచ్చి సత్వర న్యాయం పొందవచ్చని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఏఎస్ఐలు మహబూబ్ బాషా, బేగ్, ఠాణా రాత దారుడు షాకిర్, ఇతర సిబ్బంది నూతన ఎస్ఐకి స్వాగతం పలికి స్టేషన్ గురించి,పని విధానం గురించి వివరించారు.

## బాలాజీ స్వీట్స్‌ను సందర్శించిన ఆదాల







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 21)

నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ స్వీట్స్‌ను నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి బుధవారం సాయంత్రం సందర్శించారు. నెల్లూరు ప్రజలకు నాణ్యమైన స్వీట్స్‌ను వివిధ రకాలలో అందిస్తున్న శ్రీ బాలాజీ స్వీట్స్ నిర్వాహకులను ఆదాల ప్రభాకర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, స్పందన ప్రసాద్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య పాశం శ్రీనివాస్ యేసు నాయుడు, సిహెచ్ హరిబాబు యాదవ్, మంగళ పూడి శ్రీకాంత్ రెడ్డి, మల్లు సుధాకర్ రెడ్డి, వారాల లక్ష్మీనారాయణ, సిహెచ్ సూరిబాబు, మొయినుద్దీన్, బెల్లంకొండ వెంకయ్య, షేక్ జావిద్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 21)

పుల్లలచెరువు మండలం ఆర్ ఉమ్మడివరం గ్రామం లోని గుట్టబోడు తాండ నందు గతంలో మద్దిమడుగు దీక్ష గురుస్వామి శ్రీ శ్రీ శ్రీ కేతావత్ జయరాం స్వామి వారు గుట్టబోడు తండా గ్రామం నందు హనుమాన్ విగ్రహం ప్రతిష్ట చేయిస్తాను అని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం ఈ నెల 22, 23 తేదీలలో ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుంది. 22 వ తేదీన తొలిరోజు గణపతి పూజ కార్యక్రమం రెండో రోజు 23వ తేదీన శుక్రవారం నాడు ఉదయం 8:30 కి విగ్రహ ప్రతిష్ట జరుగును కార్యక్రమానికి శ్రీశ్రీ జయరామ్ గురుస్వామి వేద పండితులు పాల్గొని అంగరంగ వైభవంగా జరుపుటకు విచ్చేయుచున్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని, మాలవేయూ భక్తులందరూ పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేయగలరని ఆలయ కమిటీ వారు తెలిపారు.